శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## కూలిన గురుకుల పాఠశాల గోడ-తృటిలో తప్పిన ప్రమాదం

**బుచ్చి ఆగస్టు 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం గిరిజన బాలుర గురుకుల పాఠశాల చేపట్టు గోడ బుధవారం ఉదయం పడిపోయింది.ఈ సమయంలో విద్యార్థులెవ్వరు అక్కడ లేకుండా ఉండడంతో పెను ప్రమాదం తప్పింది.విషయం తెలిసిన వెంటనే ఐటిడిఎ పీ.డి డాక్టర్ మందా రాణి బుచ్చిరెడ్డిపాలెం నగర పాలక పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ,కౌన్సిలర్లు చీర్ల ప్రసాద్‌యాదవ్,బెళ్ళం మల్లారెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఐటిడిఎ పీ.డి మాట్లాడుతు సోమవారం కల్లా ఇక్కడ వున్న పిల్లలందర్ని దేవరపాళెంలో కొత్తగా నేర్మించిన భవనంలోకి మార్చునున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మాట్లాడుతు భవనం ప్రహారిగోడ కూలిన విషయం తెలిసిన వెంటనే సంఘటనా స్థలానికి రావడం జరిగిందని ఆమె చెప్పారు.విద్యార్థులకు ఎవ్వరికి ఎటువంటి ప్రమాదం జరగకుండా ఉండడంతో ఊపిరిపీల్చుకున్నామని అన్నారు.ఈ విషయం శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి వెంటనే విద్యార్థులందర్ని కొత్త భవనంలోకి మారుస్తామని చెప్పారు.ఈకార్యక్రమంలో కౌన్సిలర్ యానాదిరెడ్డి, ప్రవల్లిక,ఎపిఒ శ్రీనివాసులు, ఎఎంఒ శాంతకుమారి, ప్రిన్సిఫల్ రవికాంత్, తదితరులున్నారు.

**సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సిఐ**

గురుకుల పాఠశాల గోడ పడిపోయిందని తెలుసుకున్న సిఐ కోటేశ్వరరావు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఎవ్వరికి ప్రమాదం జరగకుండా ఉండడం పట్ల ఆయన ఊపిరి పీల్చుకున్నారు. విద్యార్థులకు వెంటనే ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయానలి సంబంధిత అధికారులకు సూచించారు.

## రైల్వే స్టాండింగ్ కమిటీ ఆధ్వర్యంలో తనిఖీలు



**బిట్రగుంట, ఆగస్టు 24 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో డివిజనల్ ఎడిఆర్‌యం శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్టాండింగ్ కమిటీ అధికారులు పలు తనిఖీలు నిర్వహించారు. రైల్వే రన్నింగ్ రూమ్, మెడికల్ రిలీఫ్ వ్యాన్, రైల్వే క్రూకంట్రోల్ కార్యాలయం,రైల్వే లెవల్ క్రాసింగ్ పాయింట్లు తనిఖీ చేశారు. అనంతరం క్రూకంట్రోల్ కార్యాలయంలో జరిగిన సేఫ్టీ సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రయాణికుల భద్రత, రైలు ప్రమాదాల నివారణ, సాంకేతికపరమైన తప్పిదాలు వంటి అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అధికారులతో పాటు బిట్రగుంట రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ మీనా పాల్గొన్నారు.

## సోమశిలలో 72 టిఎంసిల నీటిని నిల్వచేస్తాం



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 24 ప్రభాతవార్త** సోమశిల జలాశయంలో ఈ ఏడాది 72 టిఎంసిల నీటిని నిల్వచేస్తామని ప్రాజెక్ట్ సూపరెండెంట్ ఇంజనీర్ డీవీరమణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం నెల్లూరులోని సోమశిల ప్రాజెక్ట్ సర్కిల్ ఆఫీస్‌లో ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ జలాశయంలో ప్రస్తుతం 68.718 టిఎంసిల నీరు నిల్వవుందని. పైతట్టు ప్రాంతాల నుండి 12,875 క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుండగా. జలాశయం నుండి పెన్నార్‌డెల్టాకు 1600, కావలి కాలువకు 300 క్యూసెక్కుల నీటిని వదులుతున్నామన్నారు. సోమశిల జలాశయం పూర్తి సామర్థ్యం 78.5 టిఎంసిలు కాగా ఈ ఏడాది ఆ మేరకు నీటిని నిల్వచేసే పరిస్థితి వున్నప్పటికీ కడప కలెక్టర్ సూచనల మేరకు 72 టిఎంసిల నీటినే నిల్వచేయడం జరుగుతుందన్నారు. కాగా గత వర్షాలు-వరదల కారణంగా సోమశిల ప్రాజెక్టుకు సంబంధించి దెబ్బతిన్న అప్రాన్ పనులు రూ. 99.13 కోట్లతో జరుగుతున్నాయన్న ఎస్‌ఈ ఈ ఏడాది మార్చిలో మొదలైన ఈ పనులు రెండేళ్ళలో పూర్తికావాల్సి వుందన్నారు. ప్రాజెక్ట్‌లో 72 టిఎంసిల నీటిని నిల్వచేసిన తర్వాత వచ్చే నీటిని డెల్టాకు వదిలే సమయానికి బెడ్‌లెవల్ కాంక్రీట్ పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

## బాల్య వివాహాలపై తల్లిదండ్రుల్లో అవగాహన పెంచాలి




**కోవూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త :** గ్రామ స్థాయిలో బాల్య వివాహాలపై తల్లిదండ్రుల్లో మరింత అవగాహన పెంచేలా అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఉమామహేశ్వరి అన్నారు. కోవూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో బుధవారం అంగన్‌వాడీ కార్యకర్తలకు ఐసీపీఎస్ ఆధ్వర్యంలో భేటీ బచావో - భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల వలన వారిలో మానసిక పరిపక్వత రాకుండా ఇబ్బందులు పడే పరిస్థితి ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని యుక్తవయస్సు వచ్చిన తర్వాతే వారికి వివాహం చేసేలా చూడాలని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. అదేవిధంగా గ్రామ స్థాయిలో ఫోక్సో చట్టం, బాలల హక్కులు, బాలల సంరక్షణపై కూఆ అవగాహన కల్పించాలన్నారు. జిల్లా బాలల సంరక్షణాధికారి సురేష్ మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త వారి వారి పరిధిలో ఐసీపీఎస్ ద్వారా అందజేస్తున్న అవగాహన కార్యక్రమాలతో పాటు ప్రజలకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సేవలపై కూడా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా 1098, 181 టోల్ ఫ్రీ నెంబర్లపై కూడా అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఇన్‌చార్జి సీడీపీవో సౌజన్య పలు సూచనలు చేశారు. సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మా కార్యకర్తల జోలికి వస్తే ఊరుకోం



**నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లాలోని రాజకీయాల్లో ఉన్న పెద్ద కుటుంబాలతో పోరాటం చేసి నిలబడిన వ్యక్తులం మేమని, మీరు నథింగ్ అని డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ తీవ్రంగా హెచ్చరించారు. స్థానిక నవాబుపేట ప్రాంతంలోని రెండో పట్టణ పోలీసుస్టేషన్ ఎదుట బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయులతో మాట్లాడుతూ పోలీసు వ్యవస్థ అంటే మాకు అపారమైన నమ్మకం ఉందన్నారు. ఎవరో ఫోన్ చేశారని మా వైఎస్‌ఆర్‌సిపి కార్యకర్తలను స్టేషన్‌కు పిలవద్దని, వారిని తాకవద్దని ఈ సందర్భంగా పోలీసులను కోరారు. వైఎస్‌ఆర్‌సిపి కోసం పని చేసిన కార్యకర్తలను వైసిపి వాళ్లే ఇబ్బందులు పెట్టడం అంటే పాము తన గుడ్లను తానే తిన్నట్లుగా ఉందని విమర్శించారు. ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. మొన్న జగనన్న భవన్ శంకుస్థాపన వచ్చారని మా కార్యకర్తలను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని, జగనన్న భవన్ అనేది ఒక ట్రైల్ పార్ట్ మాత్రమేనని రానున్న రోజుల్లో త్రిబుల్‌ఆర్ సినిమా చూపిస్తామన్నారు. డివిజన్‌లలో కార్పొరేటర్లు కాకుండా వేరే వ్యక్తులను ఇన్‌చార్జులుగా నియమిస్తేనో, పోలీసులు, మున్సిపల్ అధికారులతో మమ్మల్ని ఏదో చేయవచ్చునని అనుకుంటే అది మీ అమాయకత్వం అవుతుంది తప్ప మరోటి కాదన్నారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో ఏ విధంగా వైఎస్‌ఆర్‌సిపిని గెలిపించాలని, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలనేది చూడాలి కానీ ఈ విధంగా వెన్నుపోటు పొడవడం మంచి పద్ధతి కాదన్నారు. మా కార్యకర్తలను అరెస్టు చేస్తే 5 నిమిషాల్లో బయటకు తీసుకువచ్చాం... ఏమైంది మీ పరువు... ఏమైంది మీ అధికారం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత 12 సంవత్సరాల నుంచి వైఎస్‌ఆర్‌సిపి కోసం పని చేస్తూ జగనన్న భవన్ శంకుస్థాపన్‌కు వచ్చారని తప్ప, ఎటువంటి పిట్టీ కేసులు కూడా లేని వారిని అన్యాయంగా, అక్రమంగా స్టేషన్‌కు పిలవడం కరెక్ట్ కాదని, దమ్ముంటే నాపైన మీ ప్రతాపం చూపించండని, మా పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఎవరో ఫోన్ చేశారని పుల్యయ్య సత్రం ప్రాంతం వారైన జమల్ల వినోద్‌కుమార్, మరో ఇద్దరిని ఉద్దేశపూర్వకంగా పోలీసులు స్టేషన్‌కు పిలవడం, ఇబ్బందిది పెట్టవదని పోలీసులను కోరారు. ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడే వారికి డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ శక్తి అందరికీ తెలుసని, మాతో పెట్టుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

# వైభవంగా రథోత్సవం

- భక్తులతో కిటకిటలాడిన గొలగమూడి
- పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి కాకాణి







**వెంకటాచలం, ఆగస్టు 24, ప్రభాతవార్త:** అవధూత వెంకయ్యస్వామి 40వ ఆరాధనోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ నెల 18 నుంచి 24 వరకు ఆరాధనోత్సవాలను ఈవో బాలసుబ్రహ్మణ్యం, ఆలయ కమిటటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం చివరి రోజు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు గొలగమూడికి చేరుకుని వెంకయ్యస్వామి ఆరాధన మహోత్సవాలను తిలకించారు. ఉదయం 10 గంటలకు రథోత్సవాన్ని ప్రత్యేకంగా అలంకరించి వెంకయ్య స్వామిని రథోత్సవంపై ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఈవో బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో రథాన్ని లాగి ప్రారంభించారు. అనంతరం భక్తులు గొలగమూడి గ్రామంలో రథోత్సవాన్ని ఓం నారాయణ... ఆది నారాయణ... అంటూ కోలాహలంగా రథోత్సవం నిర్వహించారు. రథం వెళ్లే మార్గంలో మహిళలు రంగవల్లులతో తీర్చిదిద్ది రథంపై ఉప్పు, మిరియాలు, గుమ్మడికాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. రథంపై చిరుదరహాసంతో ఆశీనులైన స్వామిని దర్శించుకుని భక్తులు తమ జన్మ ధన్యమైనట్లు భావించి ఆనందపరవశంలో మునిగి తేలారు. రథోత్సవానికి ఉభయకర్తలుగా పచ్చా సురేష్‌నాయుడు, వెంకటేష్‌నాయుడు, రాధాకృష్ణ నాయుడు, సౌత్ ఆములూరు వాసులు వ్యవహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇసుకపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత వైద్యసేవలు అందించారు. నెల్లూరు ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంగా ఆరాధనోత్సవాలను నిర్వహించారు.

**వెంకయ్యస్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి**

ఆరాధనోత్సవాల్లో భాగంగా పట్టు వస్త్రాలు స్వామివారికి స్థానిక శాసనసభ్యులు సమర్పిస్తారు. అందులో భాగంగా ఇప్పటివరకు రెండు సార్లు శాసనసభ్యులుగా, 8 సార్లు భగవాన్ వెంకయ్యస్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగిందన్నారు. ఈ ఏడాది మంత్రిగా 9వ సారి వెంకయ్యస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించే బాధ్యత కల్పించిన సర్వేపల్లి ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని మంత్రి వెల్లడించారు. రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి ఎల్లప్పుడు ఉండాలని స్వామిని వేడుకొన్నట్లు తెలిపారు. ఈవో బాలసుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యుల కృషితో వెంకయ్యస్వామి ఆలయ అభివృద్ధికి దాదాపు రూ.100 కోట్లపైన ఆస్తులు సమకూరాయని, ఆస్తుల పరిరక్షణకు ఈవో బాలసుబ్రహ్మణ్యం, పాలక మండలి చిత్త శుద్ధితో పని చేస్తుందంటూ మంత్రి అభినందించారు. స్వామి ఆశీస్సులు పదిలంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. అనంతరం నిడిగుంటపాళెం గ్రామానికి చెందిన స్వర్గీయ కట్టంరెడ్డి విజయమోహన్‌రెడ్డి, సతీమణి రాజ్యలక్ష్మి, సుజిత్‌రెడ్డి ప్రతి ఏటా ఆరాధనోత్సవాల రోజున భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తారు. ఈ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించి వడ్డించారు.

**శోభాయమానంగా తెప్పోత్సవం...**

భగవాన్ వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి తెప్పోత్సవాన్ని శోభాయమానంగా నిర్వహించారు. తెప్పోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో కోనేరు చుట్టూ బారులు తీరారు. స్వామివారిని ప్రత్యేక పూలతో తెప్పను సుందరంగా అలంకరించి స్వామిని తెప్పపై ఆశీనులు చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి తెప్పపై కోనేటిలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. కోనేరు చుట్టూ విద్యుత్ కాంతులతో సుందరంగా అలంకరించి తెప్ప మహోత్సవం జరుగుతున్న సందర్భంలో భారీగా బాణసంచా కాల్చి భక్తులను అలరింపజేశారు.

## కరుణాకర్ మృతిపై 27న మెజిస్ట్రీరియల్ విచారణ

**కావలి, ఆగస్టు 24 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరు కాపురస్తుడు దుగ్గిరాల కరుణాకర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై ఈ నెల 27వ తేది ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కావలి ఆర్డీవో కార్యాలయంలో మెజిస్ట్రీరియల్ విచారణ జరుగుతుందని కావలి ఆర్డీవో వి.కె.శీనానాయక్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మెజిస్ట్రీరియల్ విచారణ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల వ్యక్తులు విచారణకు హాజరై తెలిసిన విషయాలు చెప్పాలని ఆయన కోరారు.

## బాలసదనంలో ఉచిత కంటి వైద్యశిబిరం




**నెల్లూరుటౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త** ఇండియన రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరుజిల్లా అధ్యక్షులు,జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు ఆదేశాల మేరకు రెడ్‌క్రాస్ ఛైర్మన్ పి.చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ బాలసదనం నందు బుధవారం ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించారు.ఎల్.వి.ప్రసాద్ నేత్ర,విజ్ఞాన సంస్థ-హైదరాబాద్ వారి సహకారంతో ఈశిబిరాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిధిగా జిల్లా స్త్రీ శిశు సంక్షేమాధికారిణి టి.ఉమామహేశ్వరీ పాల్గొని ప్రసంగించారు.రెడ్‌క్రాస ద్వారా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ప్రతి ఒక్కరు కంటి చూపు మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఆహార పదార్థాల గురించి విద్యార్థులకు తెలియజేశారు.ఆహారంలో తాజా పండ్లు,కూరగాయాలు,ఆకుకూరలు, గుడ్లు,మాంసకృతులు ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.బలమైన ఆహారం తీసుకోవడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుందన్నారు.ప్రతిరోజు తప్పకుండా వ్యాయమంచ,నడక అలవాటు చేసుకుంటే శారీరక దారుద్యం కలుగుతుందన్నారు. రాత్రి సమయాల్లో సరైన నిద్ర ఉదయాన్నే వేకువజామున నిద్రలేవటం వల్ల కంటి చూపు మెరుగుపడుతుందన్నారు. బాలల సంరక్షణ జిల్లా అధికారి సురేష్,బాలసదన్ మేనేజర్ కె.లక్ష్మీదేవి,ఆఫీసు ఇన్‌చార్జ్ సంపూర్ణమ్మ,రెడ్‌క్రాస్ కోఆర్డినేటర్ జి.వి.రాధిక,శివకృష్ణ,ఎల్‌వి.ప్రసాద్ కంటి వైద్య నిపుణులు ముకేష్ తదితరులు పాల్గోన్నారు.

## పిఎంవైఏ స్కాలర్‌షిప్‌కు దరఖాసులు

**నెల్లూరు ఆగస్టు 24 ప్రభాతవార్త-విద్య** ప్రధానమంత్రి యంగ అచీవర్స్ (పిఎంవైఏ) సా ్కలర్‌షిప్ అవార్డుల కొరకు అర్షులయిన విద్యార్ధులు ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాదికారి పి.రమేష్ బుధవాంర ఒక ప్రకటనలో తెలిపారు. మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్, ఎంపవర్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషల్, ఎంపవరె ్మ ంట్ ఆధ్వర్య ంలో నిర్వహించే పరిక్షలకు అర్షులయిన విద్యార్ధులు ధరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. ఈనెల 26న ధరఖాస్తులకు చివరి తేదిగా పేర్కొన్న ఆయన వచ్చే నెల 11న పరిక్షలు నిర్వహిస్తామన్నారు. తల్లిదం డ్రుల సంవత్సర ఆదాయం రూ.2.50లక్షలకు మించకూడదన్నారు. 9వ తరగతి నుండి 11వ తరగతి వరకు చదివే విద్యార్ధులు అర్షులని, మరిన్ని వివరాలను వైయిటి.ఎన్‌టిఏ.ఎసి.ఐన వెబ్‌సైట్‌లో పొందుపరిచామని తెలిపారు.

## అల్లీపురం అక్రమ లేఔట్లపై కలెక్టర్ కన్నెర్ర

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 24 ప్రభాతవార్త** జిల్లావ్యాప్తంగా ఇటీవలకాలంగా చర్చనీయాంశంగా వున్న అల్లీపురంలోని అక్రమ లేఔట్లపై కలెక్టర్ కన్నెర్ర చేశారు. నెల్లూరురూరల్ మండలంలోని అల్లీపురం పరిధిలో ఏర్పాటుచేసిన లేఔట్లపై పలు ఫిర్యాదులు రావడం విదితమే. ప్రభుత్వస్థలాలు...ఇరిగేషన్ కాలువలు...బండ్‌లు ఆక్రమించి ఏర్పాటుచేసిన ఈ లేఔట్లను సందర్శించిన ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నేతలు విలువైన ప్రభుత్వస్థలాలు ఆక్రమించి నిబంధనలకు విరుద్ధంగా లేఔట్ ఏర్పాటుచేస్తుంటే జిల్లా యంత్రాంగం ఏం చేస్తోందని ప్రశ్నించడంతోపాటు జిల్లా పాలనాధికారిపై విమర్శలు గుప్పించిన విషయం విదితమే. ఆయా లేఔట్లకు సంబంధించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలుగుయువత ప్రతినిధులు సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా కూడా నిర్వహించడం జరిగింది. వచ్చిన ఫిర్యాదుల మేరకు నెల్లూరు మునిసిపల్ కమీషనర్..నుడా వైస్‌చైర్మన్..నెల్లూరు ఆర్‌డిఓ..ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో మొత్తం నాలుగు లేఔట్లపై సమగ్ర విచారణ జరిపించిన కలెక్టర్ ఆయా అధికారులు ఇచ్చిన నివేదిక మేరకు క్రమశిక్షణా చర్యలకు ఆదేశించారు. 32.63 ఎకరాలున్న మొత్తం 4 లేఔట్లలో 3.91 ఎకరాలు కాలువల పోరంబోకు భూములుగా..2.39 ఎకరాలు కెనాల్ బండ్‌గా గుర్తించిన నేపథ్యంలో ఆయా స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఆదేశించిన కలెక్టర్ లేఔట్ నిర్వాహకులపై వందశాతం జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఇక విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అల్లీపురం విఆర్వో..సంబంధిత రెవెన్యూ ఇన్స్‌పెక్టర్..ఇరిగేషన్ ఏఈ..సిబ్బందిలకు షోకాజ్ నోటీసులు జారీచేయాలని కలెక్టర్ నెల్లూరు ఆర్‌డిఓ-ఇరిగేషన్ ఎస్‌ఈలను ఆదేశించారు. అదేవిధంగా నుడా పరిదిలో నుడా అనుమతులు లేని లేఔట్లకు సంబంధించి రిజిస్ట్రేషన్లు జరపరాదని జిల్లా రిజిస్ట్రర్‌కు..సబ్ రిజిస్ట్రార్లకు సూచించడం గమనార్హం.

## కార్పొరేషన్ ఇన్‌చార్జ్ మేనేజర్‌గా ఇనయతుల్లా



**నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయం పరిపాలన సౌలభ్యం దృష్ట్యా రెవెన్యూ విభాగం సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న హెచ్.ఇనయతుల్లాను ఇన్‌చార్జ్ మేనేజర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తించాలని కమిషనర్ డి.హరిత బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాలతో తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకు ఇన్‌చార్జ్ మేనేజర్‌గానే కొనసాగనున్నారు. ఇప్పటివరకు మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆర్.రాజేంద్రప్రసాద్ అనారోగ్య కారణముతో సెలవుపై వెళ్లారు. బుధవారమే హెచ్. ఇనయతుల్లా ఇన్‌చార్జ్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వచ్చాయి.

# అణగారిన వర్గాల వారిపైనే వారి ప్రతాపం



**నెల్లూరు ఆగస్టు 23, ప్రభాతవార్త-వైద్యం** దళిత బడుగు బలహీన వర్గాల వారిపైనే పోలీసులు లాఠీలు ఝుళిపించగలరని, పోలీసులకు దమ్ము, న్యాయం చేయాలనే చావ ఉంటే జగన్ సామాజిక వర్గాన్ని టచ్ చేసి చూడాలని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ పోలీసులకు సవాల్ విసిరాడు. బుధవారం స్థానిక దర్గామిట్టలో ఉన్న సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో నగర 4వ పట్టణ ఎస్సై బాచిబాబు రూరల్ నియోజకవర్గానికి చెందిన టీడీపీకి చెందిన సాయిచందు, అతని కుటుంబసభ్యులను అసభ్య పదజాలంతో దూషించడంతో మనస్థాపం చెందిన ఆయన ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయడంతో అది గుర్తించిన అతని కుటుంబసభ్యులు ఆయనను ఆసుపత్రిలో చేర్పించారు. అది తెలుసుకున్న అబ్దుల్‌అజీజ్ ఆసుపత్రికి వెళ్ళి ఆయనను పరామర్శించి వారి కుటుంబానికి అండగా మేమున్నామని ధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ సాయిచందుని వైసీపీ నేతలు అనేక దఫాలు తమ పార్టీలోకి రమ్మని తీవ్ర ఒత్తిడులు తీసుకొచ్చారని దానికి సాయి ఒప్పుకోకపోవడంతో, అతనిపై గతంలో ఉన్న పెట్టిన కేసును వెలికితీసి ఇబ్బందులు పెట్టిన పార్టీ మారకుండా టీడీపీలోనే కొనసాగుతున్నాడని వెల్లడించారు. పోలీసు శాఖపై ఉన్న గౌరవాన్ని వారే చేతులారా నాశనం చేసుకుంటున్నారని విమర్శించారు.

నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బాచిబాబు దుర్భాషలాడి స్టేషన్‌కు పిలిపించాడని యాన్‌టిసిపెటరీ బెయిల్‌కు అప్లై చేసుకోమని తెలిపాడని అన్నారు. బెయిల్ పొందాలంటే ఎఫ్‌ఐఆర్ కాపీ ఇవ్వమని సాయి అడగడంతో మహిళలు అని కూడా చూడకుండా కుటుంబసభ్యులందరిని దుర్భాషలాడారని అబ్దుల్ తెలిపారు. సెక్షన్ 324 కింద ఉన్న కేసులు సెక్షన్ 362కి మారుస్తానని చెప్పి భయపెట్టి ఎవరికీ చెప్పుకుంటారో అని మానసిక ఇబ్బందులకు గురిచేశారని చందు తెలిపాడన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు తప్ప పోలీసులకి మరెవరూ కనపడరాని అజీజ్ ప్రశ్నించాడు. పోలీసుల ఇలాంటి తీరు మరెక్కడా పనిచేయదని, పోలీసులకు దమ్ముంటే జగన్ సామాజిక వర్గానికి చెందిన వారిని టార్గెట్ చేసి చూడాలన్నారు. తమ సొంత సామాజికవర్గంలో ఇన్ని ఉదంతాలు జరుగుతుంటే జిల్లా ఎస్పీ విజయరావు కళ్ళు మూసుకుని ఉన్నారా, దళితుల్ని చంపేయడమే పనిగా పెట్టుకున్నారా అని ఎస్పీని సూటిగా ఆయన ప్రశ్నించాడు. దళితులని వేధించడంలో, ఆత్మహత్యలకు ప్రేరేపించడంలో ఎస్పీ విజయరావు. జిల్లా పోలీసులకు మంచి కితాబు ఇవ్వాలని పేర్కొన్నారు. అన్ని రోజులు ఒకేలా ఉండవని వీటిపై హ్యూమన్ రైట్స్‌కు వెళుతామని, అందరికీ తగిన గుణపాఠం చెపుతామని అజీజ్ హెచ్చరించారు. కార్పొరేటర్ బొబ్బల.శీనయ్య గెలిచిందే అడ్డదారిలో అని అది గుర్తు పెట్టుకోవాలని అబ్దుల్ సూచించారు. టీడీపీ నేతలు కార్యకర్తలను ఇబ్బందులు పెట్టాలని, అక్రమంగా పోలీసు కేసులు బనాయిస్తె తీవ్ర పరిణామాలు తప్పవన్నారు. ఈ పరామర్శలో రాష్ట్ర కార్యదర్శి జెన్ని.రమణయ్య, ఊరందూరు.సురేంద్రబాబు, వనజారెడ్డి, జలదంకి.సుధాకర్, పూడి.ఆనంద్‌బాబు, శివాచారి, బి.రవి, ఉప్పు.భాస్కర్, కె.గంగాధర్, మేకల.నరేంద్రరెడ్డి, ఇజ్రాయెల్, శ్రీనాథ్, రమేష్‌చౌదరి, సుబ్రమణ్యం, అస్లామ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎంఎవై పక్కాగృహాలకు శంకుస్థాపన



**సంగం ఆగష్టు 24 ప్రభాతవార్త:** సంగం మండలం దువ్వూరు గ్రామంలో పిఎంఎవై పక్కాగృహాలకు హౌసింగ్ ఏఇ ఖరిముల్లా, సెక్రటరీ సిహెచ్‌వి రమేష్‌బాబు,వైసిపి నాయకులు మధన్‌మోహన్‌రెడ్డి, నాయకులు మారెళ్ల శ్రీనివాసులు అట్టహాసంగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఇ ఖరిముల్లా మాట్లాడుతు దువ్వూరు బుధవారం 18 ఇండ్లు శంకుస్థాపన చేసినట్లు ఆయన తెలిపారు. ఒక్కొక్క ఇంటికి లక్షా 80 వేల రూపాయాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.లబ్దిదారులు త్వరితగతని ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీనివాసులు,వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీహర్షద,వాలింటర్లు పాల్గొన్నారు.

## గృహనిర్మాణానికి భూమి పూజ



**వింజమూరు, ఆగస్ట్ 24, ప్రభాతవార్త:** వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీపరిధిలోని జువ్విగుంటపాళెంలో బుధవారం ప్రధానమంత్రి ఆవాస్‌యోజనా పథకం ద్వారా మంజూరైన గృహ నిర్మాణాన్ని భూమిపూజ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ రొడ్డా వెంగమ్మ, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్ , ఎంపిడిఒ స్వరూపరాణి లు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్రధానమంత్రి ఆవాస్ యోజనా పథకం ద్వారా ఊటుకూరు పంచాయతీకి 23 గృహాలు మంజూరయ్యాయన్నారు. ఒక్కో గృహానికి 1.80లక్షల రూపాయల నగదు మంజూరయ్యాయన్నారు. ఈ పథకం ద్వారా మంజూరైన గృహాలను సత్వరమే పూర్తి చేస్తామన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో సంక్షేమపథకాలు అభివృద్ధిలో ముందుకు సాగుతున్నాయని సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరతా ్నల పథకాలకు పేదలందరికీ ప్రయోజనకరమన్నారు. నియోజకవర్గంలో ఇటీవల ప్రారంభమైన గడపగడపకు మన ప్రభుత్వం విశిష్ట ఆదరాభిమానాలు అడుగడుగునా అందాయన్నారు. 2024లోభారీ మెజార్టీతో మేకపాటి గెలుపు తథ్యమని ఆయన పేర్కొనా ్నరు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెంచలయ్య, హౌసింగ్ వర్క్‌ఇన్స్‌పెక్టర్ రాముడు, మాజీ ఎంపిటిసి సభ్యులు రొడ్డా కొండయ్య, వైఎస్ఆర్‌సిపి నాయకులు రేవనూరు శ్రీనివాసులురెడ్డి, ఎనిమిరెడ్డి కొండలరావ్, పల్లా మధు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి



**వింజమూరు, ఆగస్ట్ 24, ప్రభాతవార్త:** వింజమూరు మండల పరిధిలోని పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేయనున్న వినాయక ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి అని ఎస్‌ఐ జంపాని కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ఈనెల 31వ తేదీ నుండి ప్రారంభకానున్న దృష్ట్యా విగ్రహాలను ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా పోలీసు ఉన్నతాధికారుల సలహాలు, సూచనల మేరకు ఉత్సవాలు జరపాలన్నారు. జిల్లా ఎస్పీ విజయారావ్ ఆదేశాలమేరకు గణేష్‌మండపం ఏర్పాటు చేసే స్థలాన్ని నోటరీ చేయించాలని, విగ్రహం ఎత్తు , వెడల్పు స్పష్టంగా తెలియజేయాలన్నారు. ఎన్ని రోజులు పూజలు నిర్వహిస్తారో, విగ్రహ నిమజ్జన తేదీ, నిమజ్జనానికి వెళ్ళే వాహనం డ్రైవర్ కు లైసెన్సు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఉత్సవాల సందర్భంగా పెద్ద పెద్ద శబ్ధాలుచేసే టపాకాయలు కానీ, డిజెలు కానీ ఉండరాదన్నారు. మండపం వద్ద కమిటీ సభ్యులు రాత్రి సమయంలో తప్పనిసరిగా ఉండాలన్నారు. కమిటీ సభ్యుల ఫోన్ నెంబర్లు పోలీసులకు ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరూ నియమనిబంధనలు పాటించి వినాయక ఉత్సవాలను నిర్వహించాలన్నారు.

## ఘనంగా సచివాలయ ఉద్యోగుల ఆత్మీయ అభినందన సభ

**ఉలవపాడు రూరల్, ఆగష్టు 24, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం నందు




శుక్రవారం నాడు సచివాలయ ఉద్యోగుల ఆత్మీయ అభినందన సభ ఎంపీడీఓ చెంచమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిధిగా కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరాలనే సంకల్పంతో గ్రామ వాలంటీర్, సచివాలయ వ్యవస్థను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్థాపించారని ఆయన తెలిపారు. ఎక్కడ పక్షపాతం లేకుండా సచివాలయ ఉద్యోగుల నియామకాలలో కరప్షన్ లేకుండా ఎటువంటి రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా కేవలం ప్రతిభనే ఆధారంగా చేసుకుని సచివాలయ ఉద్యోగుల నియామకాలు జరిపిన ఘనత ముఖ్యమంత్రికే చెందుతుందని ఆయన అన్నారు ముఖ్యమంత్రి ఏ లక్ష్యంతో ఈ సచివాలయాలను స్థాపించారో ఆయన అలోచనలకు అనుగుణంగా పేదలకు ఆర్థిక భరోసా కల్పించే విధంగా లక్ష్యాలను చేరుకోవాలని సచివాలయ ఉద్యోగులను ఆయన కోరారు. సచివాలయాల ద్వారా ఉద్యోగులు చేసే సేవ ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా కృషిచేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి చిత్రపటానికి సచివాలయ ఉద్యోగులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలతో అనర్థాలు

**చేజర్ల, ఆగస్ట్ 24, ప్రభాతవార్త:** బాల్య వివాహాలు చేసుకోవడం వలన ఎన్నో అనర్థాలు కలుగుతాయని



పొదలకూరు ఐసిడిఎస్ సిడిపిఒ మురగళ్ళ అన్నపూర్ణ పేర్కొన్నారు. బుధవారం చేజర్లలో జరిగిన ఐసిడిఎస్ , ఐసిపిఎస్ ల సంయుక్త సమావేశంలో ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాల నిరోధకచట్టం 2006ప్రకారం తక్కువ వయసుకలిగిన పిల్లలకు వివాహాలు చేయడం చట్టరీత్యానేరమన్నారు. ఆడపిల్లకు పెళ్ళి చేయాలంటే 18సంవత్సరాలు దాటాలన్నారు. మైనర్ బాలికలకు వివాహం చేయడం వలన భవిష్యత్తులో ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ఎవరైనా బాల్యవివాహాలు చేస్తున్నట్లు తమదృష్టికి వస్తే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు ఫోన్ సమాచారం ఇస్తే ఐసిపిఎస్ ,ఐసిడిఎస్ అధికారులు అలాంటి వివాహాలను రద్దు చేస్తారని ఆమె పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించాల్సిన రిజిస్టర్లు, మెనూ, టిహెచ్ఆర్ పంపిణీ తదితర అంశాల పై అవగాహన కల్పించారు. ఆన్‌లైన్‌లో రిపోర్టుల నమోదు గురించి ఆమె వివరించారు. ఐసిపిఎస్ పిఒ సి.హెచ్.సమత మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. బాలికల అక్రమరవాణా జరిగినా వారిపట్ల లైంగిక వేధింపులకు గురిచేస్తున్నా 1098కు ఫోన్ చేస్తే స్పందించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతిలక్ష్మి,అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సరియైన సమయంలో రాజకీయాల్లోకి వస్తా



**వలేటివారిపాలెం ఆగస్టు 24, ప్రభాతవార్త:** సరియైన సమయంలో అందరి ఆమోదం మేరకే అవసరమైని బావిస్తే రాజకీయాల్లోకి వస్తానని యోధ్ డయాగ్నసిస్ సెంటర్ హైదరాబాద్ అధినేత ఎన్నారై కంచర్ల సుధాకర్ వెల్లడించారు.ప్రస్తుతం రాజకీ యాలక తీతంగా బందుమిత్రుల, శ్రేయోభిలా షుల ఆశీస్సుల నిమిత్తం ఈ నెల 25 గురువారం మా కుమారుడు చిరంజీవి 'కంచర్ల యోధ్' జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కందుకూరులో జరిగే ఈ కార్యక్రమానికి రాజకీయ,సినీ,పారిశ్రా మిక,వ్యాపార,ఉద్యోగరంగాల నుంచి పలువురు ప్రముఖులు, కళాకారులు హాజరవుతారని చెప్పారు.కావున పాత్రికేయ మిత్రులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని తన కుమారుడిని ఆశీర్వదించాలని పాత్రికేయులకు విజ్ఞప్తిచేశారు.జన్మదిన కార్యక్రమానికి ఆహ్వానించు పాత్రికేయులను ఆహ్వానించు నిమిత్తం బుధవారం కందుకూరులోని ఆదిత్య ఫంక్షన్ హాలులో మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు ఎన్నారై కంచర్ల రాజకీయ ప్రవేశం నిమిత్తం కందుకూరులో షికార్లు చేసు_న్న పుకార్లు గురించి ముచ్చటించారు. ఇందుకు ఆయన పై విధంగా స్పందించారు. విద్యవైద్య రంగంల ద్వారా తాను నిస్వార్ధంతో ప్రజాసేవ చేసు_న్నట్లు తెలిపారు.ఇందులో బాగంగానే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన 'యోధ్ డయాగ్నసిస్' సెంటర్ ను ఆధునిక సాంకేతికపరిజ్ఞానంతో హైదరాబాద్ కేంద్రంగా తెలుగు రాష్ట్రాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పలితంగా అనేకమందికి విద్య,ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు వివరించారు. సొంతగడ్డపై మక్కువతో త్వరలో కందుకూరు ప్రాంతంలో సైతం తన సేవలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. కులమత వర్గప్రాంతాలకతీతంగా బాధిత ప్రజానీకం అంతా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఇప్పటికే అవశ్రిత చారిటబుల్ ట్రస్ట్ ఇందుకోసం పనిచేస్తున్నట్లు ససుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డయాగ్నస్టిక్ సెంటర్ ప్రతినిధులు గుత్తా నాగమోహన్, గట్టమనేని హరిబాబు,పలవురు పాత్రికేయులు, శాఖవరం సొసైటీ చైర్మన్ వడ్డమూడి రమేష్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేని ఆహ్వానించిన కంచర్ల

**వలేటివారిపాలెం ఆగస్టు 24, ప్రభాతవార్త:** మండలంలోని పోలినేనిపాలెంకు చెందిన ఎన్నారై కంచర్ల సుధాకర్ హైదరాబాద్ కేంద్రంగా ప్రపంచప్రఖ్యాతిగాంచిన యోధ్ డయాగ్నసిస్ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. ఈ నేపద్యంలో ఆయన కుమారుడు చిరంజీవి యోగ్ 2సంవత్సరాలు కు జన్మదిన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా కందుకూరులో ఈ నెల 25న నిర్వహించనున్నారు.ఇందుకు రాజకీయ,సినీ,పారిశ్రామిక,వాణిజ్య రంగాల ప్రముఖులు హాజరు కానున్నారు. ఈ నేపద్యంలో ఆయన బుధవారం స్థానిక ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి సాధరంగ ఆహ్వానించారు. ఈ ఆహ్వానం సందర్భంగా మహీధర్‌రెడ్డిపై కంచర్ల చూపిన వినయవిధేయతలు,ఎమ్మెల్యే కంచర్లకు సూచించిన సలహాలు,సూచనలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో శాఖవరం సొసైటీ చైర్మన్ వడ్డమూడి రమేష్ తదితరులు ఉన్నారు.

## దోషుల్ని పట్టుకోవడంలో నిర్లక్ష్యం తగదు




**కావలి, ఆగస్టు 24 ప్రభాతవార్త:** ముసునూరు దళిత యువకుడు దుగ్గిరాల కరుణాకర్ మృతి సంఘటనకు కారకులైన వారిని అరెస్ట్ చేయడంలో నిర్లక్ష్యం తగదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు తెలిపారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో బుధవారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, మాజీ జిల్లా అధ్యక్షులు మందా పెంచలయ్య మాదిగ, మాజీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొలకట్ల రమేష్ మాదిగ, మాజీ పట్టణ అధ్యక్షులు చేవూరు కిరణ్‌కుమార్ మాదిగ, బద్దిపూడి వివేక్ మాదిగ, వాకా జానకి, తిరుపతి పెంచలయ్య మాదిగ, కావలి శ్రీనివాసులు మాదిగలు పాల్గొని మాట్లాడారు. కరుణాకర్ మృతి సంఘటనలో కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, సురేష్‌రెడ్డిలను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. అలాకాని పక్షంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మందాకృష్ణ మాదిగ అధ్యక్షతన రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కరుణాకర్ సూసైడ్ నోట్‌లోని విషయాల్ని తెలియజేశారు. వైసిపి నేతల చర్యలపై దుయ్యబట్టారు. ఆత్మహత్య చేసుకోవడంలో గల కారణాలపై వివరించారు. ఎమ్మెల్యే వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కుక్ పోస్టుకు ధరఖాస్తు

**నెల్లూరు ఆగస్టు 24, ప్రభాతవార్త-వైద్యం:** స్థానిక దర్గామిట్టలో ఉన్న ప్రభుత్వ పెద్దాసుపత్రి ఆవరణలోని నర్సింగు కళాశాలలో ఖాళీగా ఉన్న కుక్ పోస్టుకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ నర్సింగు కళాశాల ప్రిన్సిపాల్ కోమలమ్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం నుంచి వచ్చే నెల 3వ తారీఖులోపు అర్హత ఉన్న అభ్యర్ధులు ధరఖాస్తును కళాశాలలో అందచేయాలన్నారు.ఇతర వివరాలకోసం ఎస్పీఎస్ నెల్లూరు.ఏపీ.జీవోవి.ఇన్/ నోటీస / రిక్రూట్‌మెంట్ అనే వెబ్‌సైట్‌లో పరిశీలించుకోగలరన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం

**కావలి రూరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం పంచాయతీ నడింపల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన అరగల రమణయ్య కుమారుడు అరగల విష్ణు ఈ నెల 22వ తేది అత్యాచారం చేసినట్లు మైనర్ బాలిక కుటుంబ సభ్యులు కావలి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుప్పల దీప్తి ఇంట్లో మైనర్ బాలికపై అత్యాచారం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని పోలీసులు తెలిపారు. ఆ సమయంలో బాలిక తల్లిదండ్రులు తిరుమల దర్శనానికి వెళ్లారని తెలిపారు. వారు ఇంటికి చేరుకున్న తర్వాత జరిగిన విషయం తెలుసుకొని ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిపారు. కావలి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైభంగా వెంకయ్యస్వామి ఆరాధన



**చేజర్ల, ఆగస్ట్ 24, ప్రభాతవార్త:** మండలంలోని పలు గ్రామాల్లో భగవాన్‌శ్రీ వెంకయ్యసా ్వమి ఆరాధనోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. గాలి పాళెం, నాగుల వెలటూరు, పుల్లనీళ్ళపల్లి, ఆదూరుపల్లి గ్రామాల్లోని వెంకయ్యస్వామి ఆలయాల్లో ఉదయం భగవానుని మేల్కొలుపు, సుప్రభాతసేవలతో కార్యక్ర మాలు ప్రారం భమయ్యాయి . ఉదయం నుంచి స్వామి వారికి విశేషపూజలు నిర్వహించారు. భక్తులకు స్వామివారి దర్శనం కల్పిం చారు. వెంకయ్యస్వామి విగ్రహాలను రంగురంగుల పూలతో శోభాయమానంగా అలంకరించారు . మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయా లను విద్యుద్దీప కాంతులతో అలంకరించారు. భజనలు, సాంస్కృతిక కార ్యక్రమాలను నిర్వహించారు. గాలి పాళెం ఆశ్రమ పీఠాధిపతి శ్రీహరి చినవెంకయ్యస్వామి ఆధ్వర్యంలో రథోత్స వం నిర్వహించారు. రంగురంగుల పూలతో రథాన్ని అలంకరించారు. భాజాభజంత్రీలు , తప్పెట్లు, బాణాసంచా మోతల మధ్య స్వామివారి గ్రామోత్సవం వైభవంగా జరిగింది. ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. పుల్లనీళ్ళపల్లిలో ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు-ప్రమీలమ్మ దంపతుల ఆధ్వర్యంలో ఆరాధనోత్సవాలు జరిగాయి. అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, స్వామివారి గ్రోమత్సవం నిర్వహించారు. ఆదూరుపల్లిలో సంకల రమణయ్య ఆధ్వర్యంలో ఆరాధనోత్సవాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణాన్ని శోభాయమానంగా అలంకరించారు. అన్నదాన కార్యక్రమాలు, పండరిభజనలు, కోలాటాలు నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రాంతాల్లోను వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలను ఘనంగా నిర్వహించారు.

## అల్లూరులో ఆధార్ స్పెషల్ డ్రైవ్



**అల్లూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త:** అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని ఎఫ్‌బిసి యూపి స్కూలు నందు బుధవారం ఆధార్ స్పెషల్ డ్రైవ్‌ను నగర పంచాయతీ మేనేజర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధికారుల ఆదేశాల మేరకు 5 నుండి 15 సంవత్సరాల లోపు విద్యార్థులకు ఆధార్ సేవలు నిమిత్తం స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని తెలిపారు. సుమారు 86 మంది విద్యార్థులకు ఈ ఒక్క రోజే ఆధార్ సేవలు అందించడం జరిగిందని వరప్రసాద్ తెలిపారు.ఈ సేవలు పూర్తిగా సచివాలయ పరిధిలో ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.ఈ అవకాశాన్ని విద్యార్థులకు ఉపయోగపడేలా తల్లిదండ్రులు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది నిరంజన్, మహిళా పోలీసులు కళ్యాణి, రాధిక, మౌనికలు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



**నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టణ ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా పర్యవేక్షించి అతి త్వరలో ప్రజలకు అందుబాటులో తేనున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ డి.హరిత పేర్కొన్నారు. స్థానిక 20వ డివిజన్ వనంతోపు ప్రాంతంలోని వికలాంగుల భవన్ ప్రాంగణం, 22వ డివిజన్ బి.వి.నగర్‌లోని గిరిజన భవన్ ప్రాంగణం, 29వ డివిజను గాంధీ నగర్‌లోని మహిళా ప్రాంగణంలో నిర్మిస్తున్న ఆరోగ్య కేంద్రాలను కమిషనర్ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. నిర్మాణ పనులను అత్యంత నాణ్యతతో సూచించిన గడువు లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక గొలగమూడి రోడ్డు ఇస్కాన్ టెంపులు మార్గంలోని మిట్ట కాలువపై జరుగుతున్న సిమెంటు కల్వర్టు పనులను కమిషనర్ తనిఖీ చేశారు. కల్వర్టు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి రోడ్డు మార్గం ద్వారా రవాణా సాఫీగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం కమిషనర్ స్థానిక 15, 16 డివిజనుల సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ప్రతి ఒక్క కార్యదర్శి తప్పనిసరిగా ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్‌ను ధరించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. యూజర్ చార్జీల వసూళ్లు, ఓటిఎస్ పథకం అమలును మరింత వేగవంతం చేయాలని విధుల్లో అలసత్వం వహించేవారిని ఉపేక్షించేది లేదని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో కమిషనర్ వెంట ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ప్రజాప్రతినిధులు ప్రజలకు సమాధానం చెప్పాలి



**కావలి రూరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త:** ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ప్రజలు ఏమి అడిగినా వారికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా వుందని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలి రూరల్ మండలం తాళ్ళపాళెం పంచాయతీ బట్లదిన్నె గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో బాదుడే...బాదుడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాలేపాటి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రజలపై మోపుతున్న భారాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడుతూ ఇటీవల కావలి ఎమ్మెల్యే పర్యటనలో మాకు రోడ్డు వసతి ఏప్పుడు కల్పిస్తారని సామాన్య ప్రజలు అడిగినందుకు నోర్మూసుకోమని, పగిలిపొద్ది అని బెదిరించి మాట్లాడటం ఎంత వరకు సమంజసమన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన ప్రజలతో మాట్లాడే విధానం ఇదేనా అని మండిపడ్డారు. ఈ పంచాయతీలో రోడ్లు, కాలువలు, ఎల్ ఇడి లైట్లు, అభివృద్ధి జరిగింది టిడిపి పాలనలోనే అన్నారు. వైసిపి పాలనలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో చేసిన ఏకైక వ్యక్తి నారా చంద్రబాబునాయుడు అన్నారు. తెలుగుదేశం పార్టీ గురించి మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడాలని ఆయన హెచ్చరించారు. అనంతరం బట్లదిన్నె ప్రజలు మాలేపాటికి ఘనస్వాగతం పలికారు. ఆయనను దు శ్సాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరిం చా రు. ఈ కార్యక్రమానికి తొలుత ఇటీవల మరణించిన బండ్ల వెంకటేశ్వర్లు కుమారుడు బండ్ల సురేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆర్థిక సహాయం అందజేసి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా వుంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో టిడిపి కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, నాయకులు కోసూరు వెంకటేశ్వర్లు, మక్కి శ్రీహరి, చెంచంగారి శ్రీనివాసులు, ఉప్పాలవెంకయ్య, వాయిలశ్రీనుబాబు,ఉప్పాలమాలకొండయ్య,తు ళ్ళూరు సుధాకర్, పులి సుధాకర్,పులి రమేష్ పాల్గొన్నారు.

## స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త :** గ్రామ సచివాలయాలకు ప్రజల నుంచి వచ్చే స్పందన అర్జీల పట్ల ప్రత్యేక దృష్టి సారించి వాటిని సకాలంలో పరిష్కరించేలా సచివాలయ ఉద్యోగులు ప్రత్యేక దృష్టి పెట్టాలని తహసీల్దార్ ఎం. పద్మజ అన్నారు. కోవూరు మండలం మోడేగుంట, చెర్లోపాలెం, ఇనమడుగు ప్రాంతాల్లోని సచివాలయాలను బుధవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలు అర్హులైన వారందరికీ అందజేసేలా గ్రామ సచివాలయ ఉద్యోగులు దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన వేళలను తప్పక పాటించాలని ఈ సందర్భంగా ఆమె సచివాలయ ఉద్యోగులకు సూచనలు జారీ చేశారు. విధి నిర్వహణలో అంకితభావం తప్పనిసరి అని నిర్లక్ష్యం చూపే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు.

## కూలీల శాతాన్ని ఘననీయంగా పెంచాలి



**కోవూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీల శాతాన్ని మరింత పెంచేలా డ్వామా ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఆయన డ్వామా సిబ్బందితో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ఈ పథకం కింద పనిచేసే కూలీల శాతాన్ని పెంచి వారికి ఉపాధి కల్పించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఈ పథకం కింద చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం చేపట్టే పనులను సకాలంలో పూర్తిచేసేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో డ్వామా ఏపీవో సుబ్బారావు, సిబ్బంది ఉన్నారు.

## రోడ్లుపైన నాట్లు వేసి బిజెపి వినూత్న నిరసన




**బుచ్చి ఆగష్టు 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం చెన్నూరురోడ్డు బురద గుంటలమయమైందని రోడ్డు విషయం ఎవ్వరు పట్టించుకోవడం లేదని రోడ్లపైన నాట్లు వేసి బిజెపి నాయకులు వినూత్న తరహాలోనిరసన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అద్యక్షులు రామిశెట్టిమోహన్ ఆద్వర్యంలో నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు మాట్లాడుతుజగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయి మూడున్నార సంవత్సరాలు అవుతుందని రోడ్లుమరమ్మత్తులు పట్టించుకున్న దాఖలాలు లేవనిఅన్నారు. ఈరోడ్డుపైన ద్విచక్రవాహనదారులు అనేక సార్లు ప్రమాదాలకు గురైయ్యారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక పార్కు సెంటర్‌లోతహసిల్దారు కార్యాలయం ముందు చిన్నపాటి వర్షానికి రోడ్లన్ని జలమయమౌతున్నాయని చెప్పారు. పార్కు సెంటర్ నుండి నిత్యం విద్యార్దులు డిఎల్ఎన్ఆర్ హైస్కూల్‌కి వెళుతు నానా అవస్దలు పడుతున్నారని చెప్పారు. పాలకులు, అధికారులు పంటించుకోకపోతే ఆందోళన తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు, ఎస్‌సి మోర్చ జిల్లా ఉపాధ్యాక్షులు గోళ్ల నరసింహులు, బుచ్చి నగరపాలక మునిసిపాల్టీ ప్రధాన కార్యదర్శి గంగపట్నం శ్రీనివాస్‌తేజా, బిజెవైఎం అద్యక్షులు గోలిసురేంద్ర, ఎస్‌సిమోర్చ మున్సిఫాల్టీ అద్యక్షులు నాగసాల తిరుపతయ్య, ఓబిసి మోర్చ ప్రధాన కార్యదర్శి నీలం వెంకటేశ్వర్లు, ఆవుల కాశిరెడ్డి, బోరు రామచంద్రయ్య, వంశి, అఖిలు కార్యకర్తలు పాల్గోన్నారు.

## కోవూరుపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం



**బిట్రగుంట, ఆగష్టు 24 ప్రభాతవార్త** బోగోలు మండలం కోవూరుపల్లి గ్రామంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులతో ఆయన ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. త్వరలో గ్రామ సమస్యల్ని పరిష్కరించేందుకు 20 లక్షల రూపాయలతో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు ఏవి అవసరమో ఒక ప్రణాళిక తయారు చేయాలని సచివాలయ, మండల అధికారులను ఆయన ఆదేశించారు. ఆయన వెంట ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, మండల పార్టీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఇన్‌చార్జ్ ఎంపిడివో గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నుంచి వైసిపిలో చేరిక



**బిట్రగుంట, ఆగష్టు 24 ప్రభాతవార్త** బోగోలు మండలం కోవూరుపల్లి గ్రామంలో టిడిపికి చెందిన ఇందు పూరు కృష్ణారెడ్డి బుధవారం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వైసిపి పార్టీ కండువ కప్పు కొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా టాడుతూ టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీలో వున్న ఇం దుపూరు కృష్ణారెడ్డి వైసిపిలోకి రావడం హర్షించదగ్గ పరిణా మమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, మండల పార్టీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, పార్టీ నాయకులు మేకల శ్రీనివాసులు, గండూరు శ్రీనివాసులు, మద్దిబోయిన శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బలరామిరెడ్డి చొరవ స్ఫూర్తిదాయకం



**కోవూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త :** ఉన్నత స్థానంలో ఉన్న తన కుమారుడు ప్రమాదంలో మరణించినా ఆ దు:ఖాన్ని దిగమింగుకుని గత దశాబ్ద కాలంగా పాఠశాలలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు తమ సొంత నిధులు వెచ్చించి పారితోషకం అందజేస్తున్న బలరామిరెడ్డి సేవలు ఇతరులకు స్ఫూర్తిదాయకమని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు పి. చెంచురెడ్డి తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో బుధవారం ఇటీవల 10వ తరగతి పరీక్షలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలరామిరెడ్డి కుమారుడు వెంకట కృష్ణారెడ్డి ఇదే పాఠశాలలో చదువుకుని ట్రాన్స్‌కోశాఖలో ఉన్నత స్థాయి ఉద్యోగానికివెళ్లారన్నారు. రోడ్డు ప్రమాదంలో వెంకటకృష్ణారెడ్డి మృతి చెందారని, ఆ బాధను దిగమింగుకుని పాఠశాల అభివృద్ధికి బలరామిరెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అదేవిధంగా ఈ పాఠశాలలో ఓ గది నిర్మాణానికి బలరామిరెడ్డి కుటుంబ సభ్యులు ముందుకు రావడం ఆనందించదగిన విషయమని విద్యార్థుల హర్షధ్వానాల మధ్య పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈవో రమేష్‌బాబు, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, నాగేశ్వరరావు, తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు అనే రిటైర్డ్ ఉద్యోగి ఈ పాఠశాల మీ ద ప్రత్యేక అభిమానంతో ప్రతి సంవత్సరం ఈ పాఠశాల అభివృద్ధికి తన సొంత నిధులు 10 వేలు ఇస్తానని ప్రకటించారు. అనంతరం ప్రథమ స్థానం సాధించిన ఉషశ్రీకి రూ.5 వేలు, ద్వితీయ స్థానం సాధించిన కార్తీక్‌కు రూ.3వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలోఓ మారంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, బండి జనార్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## నాడు-నేడుతో పాఠశాలల అభివృద్ధి



**కోవూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి నాడు-నేడు ద్వారా వాటి రూపురేఖలే మార్చివేశారని ఎంపీపీ టి. పార్వతి తెలిపారు. కోవూరు మండలం వేగూరు పంచాయతీ రామాపురం గిరిజన కాలనీలో బుధవారం నూతన పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా విద్య పట్ల చొరవ తీసుకుని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఏ రాష్ట్రంలో అమలు లేని పథకాలను కేవలం మన రాష్ట్రంలోనే ప్రవేశపెట్టారన్నారు. తల్లిదండ్రులు కూడా ప్రభుత్వ పాఠశాలలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

## సిఫార్సు మేరకే ఎరువులు వాడుకోవాలి



**కోవూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త :** వ్యవసాయం సాగు చేసే రైతులు సిఫార్సు మేరకే ఎరువులు వాడుకోవాలని కృషీ విజ్ఞాన కేంద్రం శృాస్త్రవేత్తలు డాక్టర్ కె. కిరణ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ ఆర్. సుజాతలు తెలిపారు. కోవూరు మండలం పాటూరు గ్రామంలో వరి పొలాలను బుధవారం పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు జిలకరలో నత్రజని, బాస్వరం అధిక మోతాదులో వాడి పొటాష్ తగ్గించడం వలన ఎండాకు తెగులు బారిన పడిందన్నారు. పైరు పాలు పోసుకునే దశకు ముందుగానే నల్లనొక్కు కంకినల్లి రాకుండా ప్రొఫెనోపాస్ 400 మి.లీ , ప్రొపికొనజోల్ 200 మి.లీ కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. ప్రధానంగా రైతులు భూసార పరీక్షల ఆధారంగానే ఎరువులు వాడుకోవాలని సూచించారు. లేనిపక్షంలో మిత్రపురుగులు కూడా నశించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, వీఏఏ మౌనిక, తదితరులు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసియున్న శ్రీ వరసిద్ధివినాయకస్వామి దేవస్థానంలో నవరాత్రి మహోత్సవాలు కన్నులపండువుగ కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల సందర్భంగా బుధవారం ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. వేకువ జామునే స్వామివారి ఆలయ ప్రధాన అర్చకులు పరాంకుశం రాఘవాచార్యులు, శ్రీకాంతచార్యులు ఆధ్వర్యంలో అభిషేకం, సహస్రనామా అర్చన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా పులాంగిసేవ, పల్లకి సేవ కార్యక్రమాలను వైభవంగా చేపట్టారు. ఆయల ధర్మకర్తలు దండి సురేష్ దంపతులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నారాయణలో ఉదరకోశ వ్యాధుల వైద్యశిబిరం



**నెల్లూరురూరల్, ఆగష్టు24 ప్రభాతవార్త** నారాయణ వైద్యకళాశాలలో ఉదరకోశ వ్యాధులకు ఆధునిక వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.హరిప్రసాదరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజి విభాగం ఆధ్వర్యంలో ఈనెల 25వతేదీ నుండి సెప్టెంబరు నెల 6వతేదీ వరకు ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నామని ప్రకటించారు. వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతర్జాతీయ వైద్య ప్రమాణాలతో దేశవ్యాప్తంగా వైద్యసేవలు విస్తరించిన ఘనత నారాయణ వైద్య కళాశాలకే దక్కుతోందని కొనియాడారు. సర్జికల్ గ్యా స్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ వి.ద్వారకానాథ్‌రెడ్డి మాట్లాడుతూ, ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఈవ్యాధులను నివారించవచ్చన్నారు. ఉదరకోశ, మలద్వార క్యాన్సర్, క్లోమగ్రంధి, లివర్ గడ్డలు, రక్తపువాంతులు, మింగడంలో ఇబ్బంది, కామెర్లు, పసిరి కలకు ఈవైద్యశిబిరంలో ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రస్తుత సీజన్‌లో ఉదరకోశవ్యాధులు అధిక మవుతున్నాయన్నారు. వ్యాధులు ప్రాణాంతకం కాకముందే తగు పరీక్షలు నిర్వహించుకోవడం ద్వారా ఆరో గ్యాన్ని పరిరక్షించుకోవాలని కోరా రు. ఎజియం భాస్కరరెడ్డి మాట్లాడుతూ, సుమారు రూ.3వేల విలువైన పరీక్షలను ఉచితంగా చేయడంతో పాటూ 50శాతం రాయితీతో సి.టి స్కాన్, ఆరోగ్యశ్రీలో శస్త్రచికిత్సలు నిర్వహిస్తారన్నారు. సంప్రదింపుల కోసం 9640100555, 7331170063 నంబర్లలో నమోదు చేసుకో వచ్చని సూచించారు. వైద్యశిబిర బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

## గ్రావెల్ అక్రమ తవ్వకాల్ని అడ్డుకున్న తిప్పవాసులు

**బిట్రగుంట, ఆగస్టు 24 ప్రభాతవార్త** బోగోలు మండలం కప్పరాళ్ళతిప్ప వద్ద అక్రమంగా తవ్వుతున్న గ్రావెల్‌ని ఆపాలని తిప్ప వాసులు గ్రావెల్ వాహనాల్ని అడ్డుకున్నారు. ఈ ప్రాంతంలో గ్రావెల్ తవ్వితే చుట్టూ వున్న నివాస ప్రాంతంలో వర్షపు నీరు నిల్చి నీటి గుంతలు తయారై ప్రమాదాలకు గురవుతామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై గతంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి దృష్టికి కూడా తాము తీసుకెళ్లామని తాత్కాలికంగా విరామం ఇచ్చి మళ్లీ తవ్వకాలు చేపట్టడం ఏమిటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా గ్రావెల్ తవ్వుతుంటే రాజకీయ వత్తిళ్ళకు లోనై అధికారులు ప్రేక్షక పాత్ర పోషించడం ఎంతవరకు సమంజసమని వారు విమర్శించారు.

**దస్తావేజు పోయినది**

నా క్లయింటు కన్నా సింధు, భర్త మదిరి కుమార్ ఇచ్చిన సంజాయిషీ మేరకు నా క్లయింటు స్థలము యొక్క లింకు డాక్యుమెంట్ నెం.126/ 87, బుచ్చిరెడ్డిపాళెం, బస్టాండు వద్ద జెరాక్స్ సెంటర్ నందు పోయినది. ఎవరికైనా ఈ డాక్యుమెంట్ దొరికిన యెడల క్రింది అడ్రస్సుకు సంప్రదించవలసినదిగా కోరుచున్నాము.

కన్నా సింధు
సెల్ నెం.82470 56619

సం/- ఐ.నరసింహారావు B.A., B.L
అడ్వకేట్ & నోటరీ
సెల్ నెం. 9848414967

## అధునాతన చికిత్సతో కాన్సర్ మటుమాయం



**నెల్లూరురూరల్, ఆగష్టు24 ప్రభాతవార్త** అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అధునాతన చికి త్సలతో కాన్సర్‌వ్యాధిని మటుమాయం చేయగలుగు తున్నామని సంబంధిత వైద్య నిపుణులు డాక్టర్ శ్రేయోష్ తెలిపారు. బుధవారం నగరంలోని మెడికవర్ హాస్పటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రాణాంతక కాన్సర్ వ్యాధికి అంతర్జాతీయ ఖరీదైన వైద్యాన్ని ప్రస్తుతం తమ హాస్ప టల్‌లో అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. తమ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కావలి పట్టణానికి చెందిన ఒక రోగి కన్ను, చెవి నొప్పితో బాధపడుతూ. ఏడాది క్రితం తమను సంప్రదిం చారన్నారు. ఆయనకు నాసాఫారెక్స్ కాన్సర్ మూడో దశలో ఉన్నట్లు గుర్తించి, ఆధునిక కీమోరేడియేషన్ వైద్యాన్ని అందించి సాధారణ స్థితికి తీసుకురాగలిగామన్నారు. తాజాగా చేసిన స్కాన్‌లో కాన్సర్ కణాలు నూరు శాతం నశించాయని నిర్ధారించామన్నారు. అనుభవజ్ఞులైన వైద్యబృందంతో పాటూ ఆధునిక సేవలు 24గంటలూ అందుబాటులో ఉన్న కారణంగానే కాన్సర్ వ్యాధిని నివారించగలుగుతున్నామన్నారు. గతంలో వ్యాధి అంటేనే భయపడేవారని, ప్రస్తుతం తమ ఇనిస్టిట్యూట్‌లో అందిస్తోన్న సేవల వల్ల ఎందరో వ్యాధి గ్రస్తుల జీవితాలు అనందమయమవుతున్నాయని వివరించారు. తన అరోగ్యాన్ని కుదుట పరచిన వైద్యులకు రోగి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్సీ కమీషన్ చైర్మన్ ప్రసాద్ బాధ్యతలు చేపట్టి ఏడాదైంది



**కావలి, ఆగస్టు 24 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమీషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ పదవీ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా కావలి ఓవర్ బ్రిడ్జి సెంటర్‌లో బుధవారం సాయంత్రం దళిత, బహుజన సంఘాల ఆధ్వర్యంలో థాంక్యూ సియం సార్ అభినందనల కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. భారీ కేక్‌ను కట్ చేసి సియంకు ధన్యవాదాలు చెబుతూ అందరికి కేక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత నాయకులు దాసరి బాలకృష్ణ మాట్లాడారు. దళిత సమాజం తన కుటుంబంలా భావించిన నిస్వార్థ వ్యక్తి విక్టర్ ప్రసాద్ అన్నారు. పూరి గుడిసెల్లో వుంటూ ఉన్నతమైన చదువులు చదువుకొని నిత్యం ఎస్సీ కులాల కోసం నిజాయితీగా నిబద్ధతతో పనిచేసిన మంచి నాయకుడు విక్టర్ ప్రసాద్ అన్నారు. దళితుల పట్ల జరుగుతున్న అన్యాయాలపై స్పందించి పరిష్కారమయ్యేంత వరకు పాటుపడటం విక్టర్ ప్రసాద్ నైజమన్నారు. ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా విక్టర్ ప్రసాద్ ఆ పదవికి వన్నెతెచ్చారన్నారు. ఈ ఏడాదిలో జగనన్నకు మంచిపేరు తెచ్చారన్నారు. ఇలాంటి మంచి వ్యక్తికి ఈ పదవి అప్పజెప్పినందుకు జగనన్నకు కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ బాధ్యులు, వైసిపి సీనియర్ నేత గంధం ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ ఎస్సీ కమీషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్‌కు ఏడాది పూర్తయిన సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది, రాష్ట్ర దళిత నేత ఎల్లంటి వెంకటేశ్వర్లు, రూరల్ విలేజ్ డెవలప్‌మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మద్దెల వెంకటేశ్వర్లు, దళిత నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్దంగా ఉండండి



**విడవలూరు ఆగష్టు 24 ప్రభాతవార్త** మండలకేంద్రమైన విడవలూరు టిడిపి మండలస్దాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈకార్యక్రమంలో కోవూరు నియోజకవర్గం ఇన్‌చార్జి టిడిపి నాయకులు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు ఎన్నికలు ఏక్షణమైనా రావచ్చునని దానిని ఎదుర్కొనేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్దంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి బూత్‌లో పోల్ మేనేజ్‌మెంట్ జాగ్రత్తగా చేయాలని అన్నారు. వైసిపి నాయకులు ఓటర్ల లిస్టు గందరగోళంగా ఇష్టానుసారంగా మార్చి వేశారని ఓటర్ల లిస్టులో పేర్లు వున్నాయో లేదో ఆందోళన పడాల్సిన పరిస్దితి ఏర్పడిందని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరు అధిష్టానం ఆదేశానుసారం ఒక్కొక్కరు కనీసం వంద మందికి మెంబర్ షిప్ ఇప్పించాలని కోరారు. ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మలిదేవి పనులలో పర్సెంటేజిలు తీసుకుంటు రైతులకు ఉపయోగపడే విధంగా పనులు చేయించడం లేదని ఆయన ఆరోపించారు. అనంతరం తెలుగుయువత నాయకులు పోలంరెడ్డి దినేష్‌రెడ్డి మాట్లాడుతు రానున్న ఎన్నికలకు టిడిపి సైనికులు సిద్దంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్క టిడిపి నాయకుడు, కార్యకర్త ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో పరిశీలకులు ధనుంజయచారి, పార్లమెంటరీ అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, మండల నాయకులు మాతూరు శ్రీనివాసులు, మైనార్టీనాయకులు, సీనియర్‌నాయకులు, తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగాల ప్రతినిదులు గ్రామ స్దాయి కార్యకర్తలు పాల్గోన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన ఎం.ఎల్.ఎ



**బిట్రగుంట, ఆగష్టు24, ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాదరావుపేట పంచాయతిలోని కొత్తూరులో ఇటీవల వివాహం చేసుకున్న నూతన వాదూవరులు గోమటం రాజా కుమారుడుశ్రీనివాసులు కోడలు మీనాను బుదవారం కావలి ఎం.ఎల్.ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆశీర్వదించారు. ఆయన వెంట మండల పార్టీ కన్వీనర్ మద్దెబోయిన వీరరఘు, నేతలు మేకల శ్రీనివాసులు, మద్ది బోయిన.శేఖ ర్, గండూ రు.శ్రీని వాసులు, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతాప్‌రెడ్డి, సుకుమార్‌రెడ్డి ఫోన్‌కాల్ డేటా తీస్తే జగదీష్ ఆచూకి

### మృతుడి సూసైడ్ నోట్‌కు స్పందించని పోలీస్ యంత్రాంగం

### అఖిలపక్ష పార్టీల నేతల ధ్వజం



**కావలి, ఆగస్టు 24 ప్రభాతవార్త** ముసునూరులో దళిత యువకుడు దుగ్గిరాల కరుణాకర్ వైసిపి నేతల వేధింపులకు ఆత్మహత్య చేసుకొని సూసైడ్ నోట్ రాసి ఐదు రోజులైనా నేటికీ వైసిపి నేతల్ని పోలీస్ యంత్రాంగం అరెస్ట్ చేయకపోవడం దారుణమని అఖిలపక్ష పార్టీల నేతలు ధ్వజమెత్తారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మన్నెమాల సుకుమార్‌రెడ్డిల ఫోన్‌కాల్ డేటాను తీస్తే జగదీశ్వరరెడ్డి, సురేష్‌రెడ్డిల ఆచూకి తెలుస్తుందని వారు పోలీసులకు సలహా ఇచ్చారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో బుధవారం అఖిలపక్ష పార్టీల నేతలు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. అఖిలపక్ష పార్టీలకు చెందిన నేతలు దామా అంకయ్య, డేగా సత్యనారాయణ(సిపిఐ), పసుపులేటి పెంచలయ్య (సిపియం), ప్రముఖ న్యాయవాది చింతాల వెంకట్రావు (కాంగ్రెస్), జ్యోతిబాబురావు (టిడిపి), పొబ్బా సాయి (జనసేన), కరవది భాస్కర్ (సిపిఐయంయల్)లు పాల్గొని మాట్లాడారు. దళిత యువకుడు దుగ్గిరాల కరుణాకర్ మృతికి వైసిపి నేతలు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, సురేష్‌రెడ్డిలే కారణమన్నారు. వారిని వెంటనే అరెస్ట్ చేయకపోతే అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో చలో కావలి పిలుపు ఇస్తామని హెచ్చరికలు చేశారు. నా చావుకు కారణం వైసిపి నేతలైన శ్రీశైలం దేవస్థానం బోర్డు మెంబర్ కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, సురేష్‌రెడ్డిలను సూసైడ్ నోట్‌లో రాసినా పోలీసులు వారిని ఐదు రోజులైనా అరెస్ట్ చేయకపోవడం అనుమానాలు రేకెత్తిస్తున్నాయన్నారు. పోలీసులు అగ్రవర్ణాలకు ఒక న్యాయం, దళితులకు ఇంకొక న్యాయం పాటిస్తున్నారన్నారు. అదే చనిపోయిన వ్యక్తి అగ్రకులమైతే క్షణాల్లో దళితుల్ని అరెస్ట్ చేయరా అని వారు ప్రశ్నించారు. చిన్న కొట్లాట కేసు జరిగి నిందితులు దొరకకపోతే కుటుంబ సభ్యుల్ని స్టేషన్‌కు పోలీసులు తీసుకురావడం అందరికి తెలిసిందేనన్నారు. దళిత యువకుడు కరుణాకర్ మృతిలో జగదీశ్వరరెడ్డి అన్నదమ్ముల్ని, కుటుంబ సభ్యుల్ని ఎందుకు స్టేషన్‌కు తీసుకు రాలేదని వారు ప్రశ్నించారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆయన సామాజిక వర్గ నేతలైన జగదీశ్వరరెడ్డి, సురేష్‌రెడ్డిలను కాపాడుతున్నారన్నారు. బలహీన వర్గాలు, దళితుల చేత ఓట్లు వేయించుకున్న ఈ ఎమ్మెల్యే ఆయన సామాజిక వర్గాన్ని కాపాడుకుంటూ దళిత వర్గాలకు అన్యాయం చేస్తారా అని ప్రశ్నించారు. అఖిలపక్ష పార్టీల నేతలు, దళిత నేతలు రోడ్డు మీదకు వచ్చి ఉద్యమాలు చేస్తే పోలీసులు కేసులు కట్టారన్నారు. ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద వచ్చే నిధులు, ప్రోత్సహకాలు ప్రభుత్వం అందిస్తే తామేదో ఇచ్చినట్లుగా ఈ వైసిపి నేతలు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటైన విషయమన్నారు. రైతుల ముసుగులో పెయిడ్ ఆర్టిస్టులను పెట్టి ఎకరా సాగు చేయని అగ్రకులాలకు చెందిన వ్యక్తులచే కరుణాకర్ అప్పుల బాధతో చనిపోయాడని మాట్లాడించడం దుర్మార్గమన్నారు. శవ రాజకీయాలు చేసేది ప్రతిపక్ష పార్టీలు కాదని వైసిపి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డేనని వారు ధ్వజమెత్తారు. కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి వేధింపుల నుంచి న్యాయం చేయాలని కరుణాకర్ మంత్రిని కలవడం ఆయన ఎమ్మెల్యేకి చెప్పడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.అంతేకాకుండా ప్రతాప్‌కుమార్‌రెడ్డి, సుకుమార్‌రెడ్డిలను కలిసి న్యాయం చేయాలని కరుణాకర్ వారి కాళ్లు పట్టుకున్నది వాస్తవం కాదా అని అన్నారు. కరుణాకర్ ఇంటి వెనుక స్థలాన్ని అంకణం 5 లక్షలకు వైసిపి నేతలు కొనుగోలు చేశారన్నారు. కరుణాకర్ ఇంటి స్థలాన్ని అంకణం లక్ష రూపాయలకు ఇవ్వాలని వైసిపి నేతలు వత్తిడి చేశారన్నారు. కరుణాకర్ సాగు చేస్తున్న చేపలను అమ్ముకున్నది వైసిపి నేతలేనన్నారు. కరుణాకర్ సాగు చేస్తున్న రెండు చెరువులలో ఒక చెరువును జగదీశ్వరరెడ్డికి వదిలివేయాలని కావలి దళితవాడకు చెందిన ఇద్దరు దళిత వైసిపి నేతల్ని దూతలుగా పంపించి బలవంతంగా తెల్ల పేపర్ల మీద మృతి చెందిన కరుణాకర్ చేత సంతకాలు పెట్టించారన్నారు. ఇప్పటికైనా పోలీసులు మీనమేషాలు లెక్కపెట్టకుండా ఈ వైసిపి నేతల్ని అరెస్ట్ చేయాలన్నారు. లేకపోతే అఖిలపక్షం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరికలు చేశారు. ఈ సమావేశంలో సిపిఐ నేత బలిజేపల్లి వెంకటేశ్వర్లు, టిడిపి నేత రామమోహన్, హఫీజ్, జనసేన నేతలు రుషికేష్, శ్రీనాధ్‌లు పాల్గొని మాట్లాడారు.

## ‘జక్కం’ కు జాతీయస్థాయి స్పాట్ లైట్ ఆవార్డ్

**వింజమూరు, ఆగస్ట్24, ప్రభాతవార్త**: వింజమూరు మండలం చాకలికొండ గ్రామ నివాసి డాక్టర్ జక్కం కృష్ణారెడ్డికి గురువారం ఢిల్లీలో జాతీయస్థాయి స్పాట్‌లైట్ అవార్డు అందుకోనున్నారు. కృష్ణారెడ్డి జ్యోతిష్యశాస్త్రంలో పిహెచ్‌డి పూర్తిచేసుకొని డాక్టరేట్ సంపాదించి రాష్ట్రస్థాయిలో వివిధరకాల అవార్డులను అందుకొని నేడు ఐటిసి లిమిటెడ్ ప్రకటించిన జాతీయస్థాయి స్పాట్‌లైట్ అవార్డుకు కృష్ణారెడ్డి ఎంపికయ్యారు. ఢిల్లీలోని మౌర్య హోటల్లో గురువారం అవార్డును అందుకోనున్నారు. కృష్ణారెడ్డి నెల్లూరులో అంజనాద్రి పీఠం స్థాపించి ఉచిత ధ్యాన శిక్షణా తరగతులతోపాటు సామాజిక సేవలో బాధ్యతాయుతంగా సేవలందిస్తూ ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల్లో అనేక ప్రశంసలను అందుకోవడంతో ఈ అవార్డు వరించింది. ఈ అవార్డు రావడం పట్ల వారి కుటుంబ సభ్యులు , చాకలికొండవాసులు, వింజమూరువాసులు హర్షం వ్యక్తం చేశారు.

## హెలిప్యాడ్ స్థల పరిశీలన చేసిన జిల్లా ఎస్పీ



కోవూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త : జిల్లాలో ఈ నెలలో జరగనున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనకు సంబంధించి కోవూరు షుగర్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో హెలిప్యాడ్ నిర్మాణానికి బుధవారం జిల్లా ఎస్పీ విజయరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన షుగర్ ఫ్యాక్టరీ ప్రాంతాన్ని నిశితంగా పరిశీలించి పోలీస్ అధికారులకు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హిమవతి, రూరల్ డీఎస్ప హరినాథ్‌రెడ్డి, సీఐలు , ఎస్సైలు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి పురస్కారగ్రహీతకు ఆత్మీయ సత్కారం



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 24 ప్రభాతవార్త** పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ఏపిబి తదితర నిధులతో మంజూరైన రోడ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తిచేసి రాష్ట్రస్థాయి పురస్కారం సాధించిన పిఐయు పొదలకూరు సబ్ డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్డీమున్వర్‌కు కార్యాలయ అధికారులు, ఉద్యోగులు బుధవారం ఆత్మీయసత్కారం చేశారు. నెల్లూరులోని పిఐయు పొదలకూరు సబ్‌డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీఈఈ దాసరి శ్రీనివాసరావు, ఏఈఈలు శ్రీనివాసరావు, సుబ్రమణ్యం, మవేక్‌రెడ్డి, ఏఈలు మురళీకృష్ణ, రఫీ, శ్రీనివాసరావు, రికార్డు అసిస్టెంట్ శ్రీనివాసరావులు మున్వర్‌ను దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా డీఈఈ దాసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పురస్కారం సాధించిన మున్వర్ పొదలకూరు సడ్‌డివిజన్‌కు మంచి గుర్తింపు తీసుకొచ్చారన్నారు. డిప్లమో ఇంజనీర్ల అసోసియేషన్ నాయకుడుగా కొనసాగుతూ మరోవైపు విధి నిర్వహణలో ఆయన ఇతరులకు మార్గదర్శకుడుగా వుంటున్నారన్నారు.

## కలెక్టర్ చక్రధర్‌బాబుకి అభినందనలు తెలిపిన సోమిరెడ్డి

**నెల్లూరు ఆగస్టు 23, ప్రభాతవార్త-వైద్యం** అల్లీపురం అక్రమ లేఅవుట్‌లో అత్యంత వేగంగా చర్యలు చేపట్టిన కలెక్టర్ కెవిఎన్.చక్రధర్‌బాబుకి తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో ధన్యవాధాలు తెలిపారు. భవిష్యత్తులోనూ భూముల, కాలువ పోరంబోకులు తదితర రైతు ప్రయోజనాలతో కూడిన భూములు సంరక్షణలో ఇలాగే స్పందించాలని ఆయన ఆ ప్రకటనలో కలెక్టర్ కోరారు.

## జిల్లాలో ఆహార ఉత్పత్తుల పరిశ్రమలకు చేయూత



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 24 ప్రభాతవార్త** ప్రధానమంత్రి ఫార్మ్యలైజేషన్ ఎండ్ మైక్రో ఫుడ్‌ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ (పీఎంఎఫ్‌ఎంఈ) పథకం ద్వారా జిల్లాలో ఆహార ఉత్పత్తులు తయారుచేసే చిన్న చిన్న కుటీర పరిశ్రమలకు చేయూతనివ్వనున్నట్టు జిల్లా గ్రామీణాభివృద్ధిసంస్థ (డిఆర్‌డిఏ) ప్రాజెక్ట్ డైరక్టర్ కేవీసాంబశివారెడ్డి పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి బుధవారం డిఆర్‌డిఏ కార్యాలయంలోని తన ఛాంబర్లో బ్యాంకర్లతో సమావేశమైన పీడీ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆహార ఉత్పత్తులను తయారుచేసే చిన్న చిన్న కుటీరపరిశ్రమలకు బ్యాంకర్లు రుణాలివ్వాల్సి వుందన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలో ఇప్పటికే ఊరగాయలు..చిప్స్..చేపలు తదితరాల ప్యాకింగ్ పదార్ధాలు తయారుచేస్తూ అమ్మకాలు సాగిస్తున్నవారికి గుర్తించడం జరిగిందన్న పీడీ ప్రధానమంత్రి ఫార్మ్యలైజేషన్ ఎండ్ మైక్రో ఫుడ్‌ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా వారిని మరింతగా ప్రోత్సహించేందుకు బ్యాంకర్లు విరివిగా రుణాలివ్వాలన్నారు. పీఎంఎఫ్‌ఎంఈ పథకం ద్వారా పురుషులకు 30 శాతం సబ్సిడీతో..స్త్రీలకు 35 శాతం సబ్సిడీతో రూ. 2 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు రుణాలు అందజేయాలన్నారు. ఆయా నిధులతో అవసరమైన మిషనరీ కొనుగోలు చేసుకొని ఆహార ఉత్పత్తులను మరింతగా ఉత్పత్తి చేసే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రస్తుతానికి జిల్లాలో 100 యూనిట్లకు రుణాలిప్పించే ప్రక్రియ చేపట్టామన్న పీడీ పీఎంఎఫ్‌ఎంఈ పథకంపై..రుణాల మంజూరు..వినియోగంపై అవగాహన కల్పించేందుకు ఈనెల 29న జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో గుర్తించిన లబ్దిదారులతో..బ్యాంకర్లతో అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఆహార ఉత్పత్తి తయారీదారులతో పాటు మహిళా మార్టుల ఏర్పాటుకు కూడా విరివిగా రుణాలివ్వాలని సాంబశివారెడ్డి బ్యాంకర్లను ఈ సందర్భంగా కోరారు. కాగా ఈ సమావేశంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా..యూనియన్ బ్యాంక్ తదితర బ్యాంక్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జనసేనలో యువత భారీగా చేరిక



**నెల్లూరు, ఆగస్టు24 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక 42వ డివిజన్ జెండావీధి ప్రాంతం నుండి యువత భారీగా జనసేనలో చేరారు. బుధవారం నగరంలోని స్థానిక జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యాలయంలో జరిగిన ఈ చేరికల్లో ఆపార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి, నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి వెంకట సుజయ్‌లు పార్టీలో నూతనంగా చేరగోరు యువతకు పార్టీ జెండాను కప్పి సాధరంగా పార్టీలోనికి స్వాగతించారు. ఈ సందర్భంగా మనుక్రాంత్ చెన్నారెడ్డి మాట్లాడుతు జెండావీధి ప్రాంతంల యువత తమ పార్టీ అధినేత సిద్దాంతాలు నచ్చి పెద్దసంఖ్యలో పార్టీలో చేరటం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో కార్పొరేషన్‌లోని 54 డివిజన్లలో పార్టీని మరింతం బోలేపేతం చేయనున్నామన్నారు. ఇప్పటికే అనేక డివిజన్‌లలో నూతన అధ్యక్షులను, నూతన కమిటీలను ఏర్పాటుచేశామన్నారు. మరి కొద్ది రోజుల్లో అన్నీ డివిజన్లలో నూతన కమిటీలను, అనుబంద సంఘాలను ఏర్పాటుచేయనున్నామని పేర్కొన్నారు. ఎవరిని కలిసిగా, ఏ గడప తొక్కినా వైసీపి పార్టీ చర్యలతో విసిగిపోయిన వారే దర్శనమిస్తున్నారని, అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాల్లోనే ఇంత వ్యతిరేఖతను మూటగట్టుకున్న ఏకైక నాయకులు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనడంలో సందేహం లేదన్నారు. వైకాపా అక్రమాలను ప్రజా వ్యతిరేఖ విదానాలను ఎండగడుతూ స్థానిక సమస్యలపై నాయకులు పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం నగర అధ్యక్ష్యులు దుగ్గిశెట్టి వెంకట సుజయ్ మాట్లాడుతు నూతనంగా ఏర్పాటుచేసిన కమిటీల ఆధ్వర్యంలోనే ఆయా డివిజన్లలో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తమ పార్టీలో వర్గవిబేదాలను ప్రోత్సహించబోమని అదినేత ఆదేశానుసారం అందరికి కలుపుకుపోవటమే తమ అభిమత మన్నారు. మెగా అభిమానులు, పవన్ అభిమానులు, జనసేన కార్యకర్తలు అందరు ఏకతాపైకి వచ్చి పార్టీ కోసం కష్టపడాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో 54 డివిజన్‌లలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుగుల కిషోర్, నాయకులు ప్రశాంత్ గౌడ్, రఘు, రాము, రాజు, వెంకటేశ్వర్లు, వంశీ, శ్రీదర్, రహీమ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు అల్లీపురం అక్రమ లేఅవుట్‌పై కలెక్టర్ కొరడా




**నెల్లూరు ఆగస్టు 24, ప్రభాతవార్త-వైద్యం** ఎట్టకేలకు ఇరిగేషన్ కాలువలను ఆక్రమించి అల్లీపురంలో అక్రమంగా ఏర్పాటుచేసిన 32 శ్రీ భగవాన్ వెంకయ్యస్వామి లేఅవుట్‌పై కలెక్టర్ చక్రధర్‌బాబు కొరడా ఝుళిపించారు. అక్రమ లేఅవుట్‌లో ప్లాట్లు కొన్న వారికి వందశాతం అపరాధ రుసుము చెల్లించడమే కాకుండా, ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ తాము చేసిన న్యాయమైన పోరాటం వల్లనే కలెక్టర్ కెవిఎన్.చక్రధర్‌బాబు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడం సంతోషమన్నారు. తాను మొదట నుంచి చెప్పినట్లు కలెక్టర్ చర్యతోనే ఇది రుజువైందన్నారు. అధికార పక్ష ఎమ్మెల్యేలు, మంత్రులు, కొంతమంది అధికారులపై పోరాటం చేయడం లేదనే, తాను కూడా డబ్బులు తీసుకున్నానని ఆరోపణలు చేశారని తెలిపారు. ఈ నేపధ్యంలో అవినీతిపై సకాలంలో చర్యలు తీసుకోకపోవడంతో కలెక్టర్‌కి సైతం 5కోట్ల అందాయని పలు దగ్గర్ల ప్రచారం సాగిందని మీరు ఇందులో భాగస్వాములుగా ఉన్నారని విమర్శించాల్సి వచ్చిందని, నేను, సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి కూడా అందుకున్నారని, దాని వల్లే నేను కూడా అనాల్సి వచ్చిందని ఈ సందర్భంగా కలెక్టర్‌కి అబ్దుల్ వివరణ ఇచ్చారు.

ఇది ప్రకటన విడుదల చేయడమే కాకుండా దానిని అమలు చేయాల్సిన బాధ్యత కూడా కలెక్టర్‌గా మీపై ఉందన్నారు. ఇరిగేషన్ కాలువలు, కాలువ గట్లు అయిన 6 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకి గురి అవుతుందని తమ దృష్టికి తీసుకువచ్చిన పెద్ద చెరుకూరుకి చెందిన అనిల్ అనే అతనికి 5 ఎకరాల భూమి ఉందని, అయితే దానిలో కొంత భూమి ప్రభుత్వ భూమి ఉందని ఇప్పటికే అతని భూమిపై దొంగలైన విఆర్వో, ఆర్‌ఐలు సర్వే నిర్వహించి అతనిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వారిపై కూడా కలెక్టర్‌గా మీరు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ లేవుట్‌లో ఆర్డీఓ, నుడా, ఇరిగేషన్‌ల పర్మిషన్లు లేవన్నారు. ఇది ఒక్క పర్మిషన్ లేకపోయినా ఎమ్మెల్యేలు, మంత్రులు కొంతమంది అధికారులతో కలిసి అధికారమే రాజభోగమే చందాన దోచేందుకు సిద్ధమైయ్యారని వెల్లడించారు. కలెక్టర్ ఆ అక్రమ లేఅవుట్‌కి పర్మిషన్ కోసం వస్తె నుడా పర్మిషన్‌కి కూడా ఒకటికి వందశాతం పెనాల్టీ వసూలు చేయ్యాలని ఆదేశాలు ఇవ్వడం ఎంతో సంతోషమన్నారు. దాంతోపాటు నుడా పరిధైన తడ నుంచి ఒంగోలు సరిహద్దులు దాకా ఏ ఒక్క ప్లాటు కూడా నుడా పర్మిషన్ లేకుండా రిజిస్ట్రేషన్ చేయకూడదని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని అజీజ్ తెలియచేశారు. అరెకరానో ఏసుకునే లేవుట్ కాదు ఇది ఒక మాఫియా కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి ఆ లేఅవుట్ పూర్తి చేసి ఉంటే ఆయనకి చెందేది రూ. కోట్లలని, ఆయన డ్రామాలు చూస్తే రోజు ఏదో ఒక ఊరికి పోతాడు అక్కడ గుడికి విరాళం అని రూ.5లక్షలు ఇస్తాడు, ఒకరికి కళ్ళు పెట్టిస్తాడు, మరొకరికి చదువు చెప్పిస్తానంటాడు, ఇది అంతా ఎవరి డబ్బు ప్రజల డబ్బు దానిని కోట్ల రూపాయలు దోచుకుంటూ ప్రజలకు నేను మీకు అది చేస్తాను ఇది చేస్తాను అని కోట్లాది రూపాయలను దోచుకుంటున్నాడని అతనిని ఎవరూ నమ్మొద్దన్నారు. ఇప్పటికే జిల్లాలో ఇసుక దగ్గర నుంచి అడవినే కాక ప్రభుత్వ భూమిలను సైతం దోచుకుంటున్నారని మండిపడ్డారు. కోటంరెడ్డి లేఅవుట్లు వేసుకుంటున్నాడు అనుకుంటే ఏకంగా 32 ఏకరాలకు గాను రూ.64కోట్లు, మన భూమి ఆరున్నర ఎకరా వాళ్ళకి ఉచితం దాని విలువ రూ.8కోట్లు దోచుకుంటున్నాడని మనకు పిచ్చి కాబట్టే ఆయనని నమ్ముతామని అబ్దుల్ ధ్వజమెత్తాడు. ఏమి మోసం ఇది మామూలు మోసం కాదు ఇది మాఫియా, అలాగే కొత్తూరులో చూస్తె ఒకరి తాతల నాటిది అయిన 8 ఎకరాల భూమి చుట్టూ ఎమ్మెల్యే అండ్‌కో గోడలు కడుతున్నారని తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఈ ఆర్డర్ విడుదల అవడం ఎంతోమంచి జరిగిందన్నారు. అనిల్ నిన్ను చూసి బయపడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే నిన్ను చూసి టీడీపీ వాళ్ళు అధికారులను పంపిస్తామంటే ఇక్కడ ఎవరు చేతులు కట్టుకుని కూర్చోలేదని శ్రీధర్‌రెడ్డిని హెచ్చరించాడు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి జెన్ని.రమణయ్య, చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి, కె.గంగాధర్, జలదంకి.సుధాకర్, సాభిర్‌ఖాన్, మేకల.నరేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలను తనిఖీచేసిన జె.సి



జలదంకి, ఆగస్టు24, ప్రభాతవార్తః జిల్లా జియింట్ కలెక్టర్ కూర్మనాద్ బధవారం జలంకి మండలంలోని జలదంకి, సోమవరప్పాడు సచివాలయాలను తనిఖీచేశారు. ఈసందర్భంగా రికార్డులను పరిశీలించారు. సిబ్బంది పనితీరును అడిగితెలుసుకున్నారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ఉత్సుకత చూపాలన్నారు. ఎక్కడా అలసత్వం దరిచేరనీయకుండా పనిచేయాలని ఆదేశించారు. అనంతరం సోమవరప్పాడు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు పొలాన్ని స్తానికుడైన సురేష్‌రెడ్డి ఐదెకరాల భామిని ఇచ్చివున్న నేపద్యంలో ఆయ నకు గ్రామ సర్వేనంబర్ 404లోని ప్రభుత్వం భూమిని కేటాయించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట కావలి ఆర్.డి.ఓ శీనానాయక్, తహసిల్‌దార్ శీతామహాలక్ష్మి, సర్వేయర్ ఎస్.కె మస్తాన్ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతలేకనే రైతన్న దగాపడుతున్నాడు



**జలదంకి, ఆగస్టు24, ప్రభాతవార్తః** ఆరుగాలం కష్టించి దేశానికి పట్టెడన్న పెడుతున్న రైతాంగంలో ఐఖ్యత కొరవడి అన్నిరకాలుగా దగాకు గురౌతున్నాడని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ సమాఖ్యఅధ్యక్షుడు సి.ఎస్.ఆర్ కోటిరెడ్డి పేర్కొన్నారు. బుదవారం ఆయన జలదంకి మండలం బ్రాహ్మణక్రాక గ్రామానికి విచ్చేశాడు. సి.ఎం.ఆర్ నగదు మండల రైతులకు అందక పోవడం ప్రొక్యూర్‌మెంట్‌లో జాప్యం తదితరాలపై రైతులతో కలసి ఆయన జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు పోయిన నేపద్యంలో స్తానిక కర్షకులు ఆయనను ఘనంగా సన్మానించారు. స్తానిక రేడియారం సెంటర్‌లో ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడారు. కమర్షియల్ క్రాప్‌కు గిట్టుబాటు దర ఒకరకంగా అటు, ఇటు వుంటుందని కాని దీర్గకాలకంగా వరిరైతే అన్యాయమౌతున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రవేటు డీలర్స్‌ను ఆశ్రయించి మోసపోయి విసుగుచెంది సి.ఎం.ఆర్ దాన్యం తరలిస్తే అక్కడ నెలల తరబడి నగదు అందించక కృంగదీస్తుంటే ఎవరిని ఆశ్రయించాలని ప్రశ్నించాడు. ప్రభుత్వాలు అనేక రకాల చట్టాలు అంటూ ప్రకటనలు గుప్పించడమేకాని ఆచరణలోకి వచ్చేసరికి ఘోరంగా విఫలమౌతున్నాయని విమర్శించారు. ఈతంతు అప్పుడు, ఇపుడు జరుగుతూనేవుందన్నారు. అలా జరగకుండా వుండాలంటే అన్నదాతలు రైతులుగానే వుండాలని ఏపార్టీకి కొమ్ముకాచినా ఇదే పరిస్తితి పునరావృతం అవుతూనే వుంటుందని చెప్పారు. కావున అందరూ చేయిచేయి కలపాలని పిలుపునిచ్చారు. ప్రముఖ సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ కర్షకులు ఆదనికి వ్యవసాయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని అదిక దిగుబడులు పొందాలని సూచించారు. న్యాయ విజ్ఞాన సదస్సులు, లోక్ అదాలత్ వంటివాటిపై అవగాహన కలిగి వుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘ సమాఖ్య నేత ఎ.వి.ఎస్ నాయుడు పాల్గొన్నారు.

## జిల్లాలో పక్కాగా ధాన్యం సేకరణ




**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 24 ప్రభాతవార్త** జిల్లాలో ప్రస్తుత వ్యవసాయ సీజన్ (లేట్ రబీ)కి సంబంధించి ధాన్యం సేకరణ పక్కాగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాధ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. లేట్ రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లపై పౌరసరఫరాససంస్థ..పౌరసరఫరాలశాఖ..వ్యవసాయశాఖ అధికారులు..ఆర్‌డిఓలతో బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్‌శంకరన్‌హాల్‌లో సమావేశమైన ఆయన ఈ సందర్బంగా మాట్లాడుతూ ధాన్యం సేకరణ పక్కాగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తిచేయాలన్నారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్‌కు సంబంధించి జిల్లాలో 1.80 లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం సేకరించాల్సి వుందన్న జేసీ అందుకు అవసరమైన ప్రక్రియ మొదలుపెట్టాలన్నారు. వస్తున్న దిగుబడులను బట్టి రైతుభరోసాకేంద్రాలు వేదికగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయాలన్న రోణంకి కూర్మనాథ్ ఆయా కేంద్రాలలో అవసరమైన మెటీరియల్ సిద్దం చేసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియలో వాలంటీర్లను.. సచివాలయ సిబ్బందిని భాగస్వామ్యులను చేయాలన్న జేసీ వాలంటీర్లను రూట్‌ఆఫీసర్లుగా వినియోగించుకోవాలన్నారు. ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇప్పించాలన్న ఆయన ట్రక్‌షీట్ జనరేట్ అయిన తర్వాతే ధాన్యం మిల్లులకు బయల్దేరేలా చూడాలని గతంలో జరిగిన తప్పులు..పొరపాట్లు పునరావృతం కాకుండా కట్టుదిట్టంగా ఈ ప్రక్రియ చేపట్టాలన్నారు. ధాన్యం సేకరించడం. మిల్లులకు పంపడం తదితరాలన్నీ దశలవారీగా ఫోటోలు తీసి నిర్దేశించిన యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్న జేసీ ఎక్కడా రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం పండించిన రైతులందరూ ప్రభుత్వం నిర్దేశించిన గిట్టుబాటు ధర పొందేలా చూడాలన్న జేసీ ఈ ప్రక్రియలో దళారుల జోక్యం పూర్తిస్థాయిలో అరికట్టాలన్నారు. ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి గతంలో వచ్చిన సమస్యలు పునరావృతం కాకుండా పక్కాగా...పకడ్బందీగాఈ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ జరపాలన్నారు. కాగా ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాలసంస్థ మేనేజర్ పద్మ, జిల్లా పౌరసరఫరాలశాఖాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయితీ అధికారి ధనలక్ష్మి, మార్కెటింగ్ ఏడి అనితకుమారి, వ్యవసాయశాఖ జేడీ సుధాకర్‌రాజు, సివి ల్‌సప్లైస్ విజిలెన్స్ అధికారి ఎంవీసుధాకర్, నెల్లూరు ఆర్‌డిఓ మలోల. కావలి ఆర్‌డిఓ శీనానాయక్, ఆత్మకూరు ఆర్‌డిఓ కరుణకుమారి, వ్యవసాయశాఖ ఏడి నర్సోజీరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మొదటిదశలో నాలుగు మహిళా మార్టులు



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 25 ప్రభాతవార్త** జిల్లాలో మొదటిదశగా కందుకూరు, కావలి, వింజమూరులలో మహిళా మార్టులను ఏర్పాటుచేయనున్నట్టు జిల్లా గ్రామీణాభివృద్ధిసంస్థ (డిఆర్‌డిఏ) ప్రాజెక్ట్ డైరక్టర్ కేవీసాంబశివారెడ్డి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణంలోని డిఆర్‌డిఏ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మహిళా సాధికారతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న మహిళా మార్టులు ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. స్వయం సహాయక సంఘాలలోని మహిళలచే ఈ మార్టులు ఏర్పాటుచేయడం జరుగుతోందన్న పీడీ ఈ మార్టుల ద్వారా నాణ్యమైన సరకులను..కూరగాయలను బహిరంగ మార్కెట్ ధరలకన్నా తక్కువ ధరలకు అందించడం జరుగుతుందన్నారు. పొదుపు మహిళలకు అదనపు ఆర్థిక ప్రయోజనం కల్పించేలా వారి పేదరికాన్ని నిర్మూలించడమే ధ్యేయంగా ఈ మహిళా మార్టులను ఏర్పాటుచేయడం జరుగుతోందన్న ఆయన ప్రయోగాత్మకంగా జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకటిచొప్పున మహిళా మార్టు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మొదటిదశగా ఇందులో కందుకూరు, కావలి, వింజమూరులలో మహిళా మార్టులు ఏర్పాటుచేయనున్నామన్న సాంబశివారెడ్డి ఇందుకు అవసరమైన భవనాలు గుర్తించడం జరిగిందన్నారు. మహిళా మార్టుల నిర్వహణ కోసం స్వయం సహాయక సంఘాల సభ్యులతో సొసైటీలు ఏర్పాటుచేయడం జరుగుతుందన్న పీడీ 11 మంది ఉత్సాహవంతులైన పొదుపు సభ్యులను బోర్డు ఆఫ్ డైరక్టర్లుగా ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులనే ఇందులో షేర్‌హోల్డర్లుగా చేరుస్తున్నామన్న పీడీ ఇందుకోసం ఒక్కో సభ్యురాలు రూ. 200 రూపాయలు..మరో రూ. 10 రూపాయలు సభ్యత్వరుసుంగా కట్టాల్సి వుందన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలో వెయ్యికి పైగా స్వయం సహాయక సంఘాలున్నాయన్న ఆయా సంఘాల నిర్వహణకు 30 మంది విఓఏలు పనిచేస్తున్నారన్నారు. మహిళా మార్టు ద్వారా ఒక్కో విఓఏ పరిధిలో రోజుకు రూ. 50 వేల రూపాయల మేర సరకులు విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నామని..ఒక్కో మార్టు నుండి నెలకు రూ. లక్ష రూపాయల వరకు ఆదాయం వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. ఒక్కో మార్టు నిర్వహణకు రూ. 25 నుండి రూ. 30 లక్షలు అవసరం అవుతుందన్న సాంబశివారెడ్డి స్వయం సహాయక సంఘ సభ్యులు షేర్‌క్యాపిటల్‌ను ఇందుకోసం వాడుకోవడం జరుగుతుందని..మార్టు నిర్వహణకు ఆ మొత్తం చాలకుంటే యూనియన్‌బ్యాంక్-స్టేట్‌బ్యాంక్‌ల నుండి రుణాలిప్పించడం జరుగుతుందన్నారు. ఇక ప్రతి మార్టుకు ఒక ఎలక్ట్రిక్ వాహనాన్ని సమకూర్చడం జరుగుతుందన్న డిఆర్‌డిఏ పీడీ ఆ వాహనం ద్వారా ఇంటింటికీ నాణ్యమైన సరకులను అందించడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ నెలాఖరులో కందుకూరు, కావలి, వింజమూరులలో మహిళామార్టులను అందుబాటులోకి తీసుకువస్తామన్న ఆయన తర్వాత పొదలకూరు. రాపూరులలో మహిళా మార్టులను ప్రారంభించడం జరుగుతుందన్నారు.